


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక :176 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శుక్రవారం 28 ఫిబ్రవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :176 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA FRI 28 FEBRUARY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada, Visakhapatnam, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

# మంత్రి నారా లోకేశ్ సమక్షంలో స్కిల్‌బీ అవగాహన ఒప్పందం

- స్కిల్‌బీ ద్వారా నర్సింగ్ స్టూడెంట్స్ కు జర్మన్ భాషలో శిక్షణ
- ఏటా వెయ్యి మంది నర్సింగ్ విద్యార్థులకు జర్మనీలో ఉద్యోగాలు
- బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం విద్యనభ్యసించే విద్యార్థినులకు ఐరోపా దేశాల్లో ఉద్యోగావకాశాలు

**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం విద్యనభ్యసించే విద్యార్థినులకు జర్మనీ, ఐరోపా దేశాల్లో ఉద్యోగావకాశాలు లభించేలా శిక్షణ ఇప్పించేందుకు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, స్కిల్‌బీ నడుమ అవగాహన ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఇరుపక్షాలు ఎంఓయుపై సంతకాలు చేశాయి. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... జర్మనీలో వృద్ధుల సంరక్షణ, ఆసుపత్రుల్లో 3 లక్షల మంది నర్సింగ్ అభ్యర్థుల కొరత ఉందని తెలిపారు. యూరప్ లో ముఖ్యంగా జర్మనీలో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు గాను రాష్ట్రంలో నర్సింగ్ విద్యనభ్యసించిన విద్యార్థినులకు స్కిల్‌బీ ద్వారా జర్మన్ భాషలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ వల్ల ప్రతి ఏటా వెయ్యి మంది నర్సింగ్ విద్యార్థినులకు జర్మనీలో అత్యుత్తమ ప్యాకేజీతో ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు.

స్కిల్‌బీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కో ఫౌండర్ వింజమూరి రవిచంద్ర గౌతమ్, సీఈఓ ఉజ్వల్ చౌహన్ మాట్లాడుతూ... తమ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 10వేల మందికిపైగా విదేశాల్లో ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పారు. స్కిల్‌బీ అంతర్జాతీయస్థాయి అత్యుత్తమ రిక్రూట్‌మెంట్ స్టార్టప్‌లలో ఒకటిగా ఉందని తెలిపారు. జర్మనీ, పోలాండ్, హంగేరీ, లిథువేనియా, లాట్వియా, ఇతర తూర్పు ఐరోపా దేశాలకు తమ సంస్థ ద్వారా అభ్యర్థులను రిక్రూట్ చేస్తున్నామని అన్నారు. ఏపీఎస్ఎస్‌డీసీ భాగస్వామ్యంతో బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం స్పెషలైజేషన్ తో గ్రాడ్యుయేషన్ పొందిన



నర్సులకు జర్మన్ భాషలో ఉచిత శిక్షణ ఇచ్చి, ప్లేస్ మెంట్ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. స్కిల్‌బీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఏపీఎస్ఎస్‌డీసీలు భాషా నైపుణ్య కొరతను పరిష్కరించి, ఏపీని నైపుణ్య రాజధానిగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, విశాఖపట్నంలోని ప్రైవేటు నర్సింగ్ కళాశాలలు, ఉమ్మడి తూర్పుగోదావరి, విజయనగరం, శ్రీకాకుళం పరిసర ప్రాంతాల్లోని 4వేల మందికి పైగా నర్సింగ్ విద్యార్థులకు స్కిల్‌బీ ద్వారా
జర్మన్ భాషలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ట్రైనింగ్ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, ఏపీఎస్ఎస్‌డీసీ సీఈఓ గణేశ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ మనోహర్, మెడిక్రూటర్ ఎండీ రోనాల్డ్ రెస్కే పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

- ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నేడు ఎన్నికలు
- ఉండవల్లిలోని పోలింగ్ కేంద్రంలో ఓటేసిన చంద్రబాబు, లోకేశ్
- ఈ ఎమ్మెల్సీ స్థానం కోసం బరిలోకి మొత్తం 25 మంది అభ్యర్థులు



**పెన్ పవర్ డెస్క్:**ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల స్థానానికి ఈరోజు ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉండవల్లిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో చంద్రబాబు, లోకేశ్ తమ ఓటు వేశారు. ఇక ఈ పట్టభద్రుల
ఎమ్మెల్సీ స్థానం కోసం మొత్తం 25 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అయితే, వీరిలో కేఎస్ లక్ష్మణరావు (పీడీఎఫ్), ఆలపాటి రాజేంద్రప్రసాద్ (కూటమి) మధ్య ప్రధాన పోటీ నెలకొంది.

## ఆంధ్రకు అంజనీ కుమార్.. క్యాట్‌ను ఆశ్రయించిన అభిలాష బిష్త్



**పెన్ పవర్ డెస్క్:** ఐపీఎస్ అధికారి అంజనీ కుమార్ ఆంధ్రప్రదేశ్‌లో రిపోర్టు చేశారు. తెలంగాణ నుంచి రిలీవ్ కావడంతో ఏపీ సర్వీస్‌కి వెళ్లారు. తెలంగాణలో డీజీపీగా పని చేసిన ఆయనకు.. ఏపీ సర్కార్ ఏ పదవి ఇస్తుందనేది ఆసక్తిగా మారింది. కాగా, రాష్ట్ర విభజన సమయంలో అంజనీ కుమార్ ఏపీకి అలాట్ చేయబడ్డారు. కానీ ఇన్నేళ్లు ఆయన తెలంగాణలోనే పని చేస్తున్నారు.

వివరాలు 2లో..

## ఎమ్మెల్సీ ఓటు వేయలేని పరిస్థితిలో ఏపీ డిప్యూటీ సీఎం...


- ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జరుగుతున్న ఎన్నికలు
- పవన్ గ్రాడ్యుయేట్ కాకపోవడంతో ఓటు వేయలేని వైనం
- ఉండవల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్న చంద్రబాబు, లోకేశ్



**పెన్ పవర్ డెస్క్:**ఏపీలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, ఒక ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఈరోజు ఎన్నికలు జరుగుతున్నాయి. గుంటూరు-కృష్ణా జిల్లాలు... ఉభయగోదావరి

వివరాలు 2లో..

## ముగిసిన మహా కుంభమేళా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ట్వీట్



- పూజల్లో లోపం ఉంటే క్షమించాలని గంగామాతను ప్రార్థించిన మోదీ
- ఏర్పాట్ల విషయంలో లోపాలుంటే క్షమించాలంటూ భక్తులకు విజ్ఞప్తి
- భారతీయుల ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచిందన్న ప్రధాని
- యూపీ ప్రభుత్వం, ప్రజలు ఆధ్యాత్మిక వేడుకను విజయవంతం చేశారన్న ప్రధాని

వివరాలు 2లో..

## ఆంధ్రప్రదేశ్ కృష్ణా జలాలను తరలించుకుపోతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఆపడం లేదు

- బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తుంటే రేవంత్ రెడ్డి మాట్లాడటం లేదని విమర్శ
- కృష్ణా జలాలపై బీఆర్ఎస్ ఫిర్యాదు తర్వాతే కేఆర్ఎంబీ వద్ద ఫిర్యాదు చేశారన్న హరీశ్ రావు
- ఎస్ఎల్‌బీసీ సొరంగంలోకి తమను అనుమతించలేదన్న హరీశ్ రావు



వివరాలు 2లో..

## మహా కుంభమేళాకు 66.21 కోట్ల మంది భక్తులు.. రూ. 3 లక్షల కోట్లకు పైగా బిజినెస్!



- జనవరి 13న ప్రారంభమై 45 రోజుల పాటు సాగిన మహా కుంభమేళా
- మహా శివరాత్రి సందర్భంగా నిన్నటితో ముగిసిన ఆధ్యాత్మిక కార్యక్రమం
- త్రివేణి సంగమం వద్ద 66.21 కోట్ల భక్తులు పుణ్యస్నానం ఆచరించారన్న సీఎం యోగి
- ముందు సుమారు 40 కోట్ల మంది భక్తులు.. దాదాపు రూ. 2 లక్షల కోట్ల వ్యాపార లావాదేవీలు జరుగుతాయని అంచనా
- దేశ విదేశాల నుంచి కుంభమేళాకు అపూర్వమైన స్పందన
- భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం.. ఏకంగా రూ. 3లక్షల కోట్లకు పైగా బిజినెస్

వివరాలు 2లో..

## అక్రమ నిర్మాణాలు, బ్యాంకు రుణాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ

- ఇటీవల సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలతో తాజా మార్గదర్శకాలు జారీ
- నివాసయోగ్య పత్రం చూశాకే బ్యాంకులు నిర్మాణాలపై రుణాలు ఇవ్వాలి
- అధికారులు ఎప్పటికప్పుడు బిల్డింగ్ ప్లాన్, నిర్మాణాన్ని తనిఖీ చేయాలని ఆదేశాలు

**పెన్ పవర్ డెస్క్:**అనధికార, అక్రమ నిర్మాణాలకు సంబంధించి ఆంధ్రప్ర దేశ్ ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అన్ని రాష్ట్రాలకు ఇటీవల సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాల తో తాజా మార్గదర్శకాలు జారీ అయ్యాయి. పురపాలక శాఖ జారీ చేసిన

వివరాలు 2లో..




## కోవిడ్ వ్యాక్సిన్ వల్ల చనిపోయిన బాధిత కుటుంబాలకు పరిహారం ఇస్తున్నారా..?

### కేంద్రానికి సుప్రీం సూటి ప్రశ్న




**పెన్ పవర్ డెస్క్:**కోవిడ్ వ్యాక్సినేషన్ దుష్ప్రభావాల కారణంగా చనిపోయిన వారికి పరిహారంపై కేంద్రం స్పందించాలని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. కరోనా వ్యాక్సిన్ తీసుకున్న దేశ ప్రజల్లో కొందరు టీకా పడకపోవడంతో దుష్ప్రభావాల కారణంగా చనిపోయారు. ఇలా చనిపోయిన వారి బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించేందుకు కేంద్రం ఏదైనా పాలసీ చేసిందో.. లేదో చెప్పాలని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం అడిషనల్ సోలిసిటర్ జనరల్ ఐశ్వర్యా భాటిని అడిగింది. కోవిడ్-19 వ్యాక్సిన్

వివరాలు 2లో..

## వంశీ, పోసాని బుక్ అయ్యారు...

### తాజాగా వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ కు షాక్ ఇచ్చిన పోలీసులు

- మహిళతో అసభ్యకరంగా వీడియో కాల్ చేసిన కేసు
- మాధవ్ పై కేసు పెట్టిన వాసిరెడ్డి పద్మ
- విచారణకు హాజరు కావాలంటూ మాధవ్ కి నోటీసులు ఇచ్చిన సైబర్ క్రైమ్ పోలీసులు



వివరాలు 2లో..

## పోసాని కృష్ణ మురళి భార్యను పరామర్శించిన జగన్

- పోసాని భార్య కుసుమలతకు ఫోన్ చేసిన జగన్
- పోసానికి పార్టీ అండగా ఉంటుందని చెప్పిన వైసీపీ అధినేత
- పొన్నవోలుతో పాటు పలువురు వైసీపీ నేతలను కోర్టు వద్దకు పంపించామని వెల్లడి

వివరాలు 2లో..

**పెన్ పవర్ డెస్క్:**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఆయన కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో సినీ నటుడు పోసాని కృష్ణమురళిని ఏపీ పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ లోని నివాసంలో పోసానిని అరెస్ట్ చేసిన పోలీసులు... అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్



## ఎడిటర్ వ్యూ

# రోజులు వేడుకలు? 66 కోట్ల పుణ్యస్నానాలు

భారత ఆధ్యాత్మిక ప్రగతికి నిదర్శనమైన కుంభమేళకు దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి కోట్ల మంది భక్తులు పోటెత్తారు. ప్రయాగ్‌రాజ్‌లోని గంగా, యమునా, సరస్వతి నదుల పవిత్ర త్రివేణి సంగమంలో 45 రోజుల పాటు సాగిన వేడుకలు.. ఆద్యంతం ఆధ్యాత్మికత, భక్తిపారవశ్యంతో నిండిపోయాయి. కనీవిని ఎరుగని రీతిలో నిర్వహించిన 'మహా కుంభమేళా' పరిసమాప్తం అయ్యింది. 144 ఏళ్లకోసారి వచ్చే ఈ విశిష్ఠ కుంభమేళా జనవరి 13న ఆరంభమైంది. ప్రపంచంలోనే అతిపెద్ద జన జాతరగా భావిస్తున్న ఈ మహా స్నానఘట్టం మహా శివరాత్రితో ముగిసిపోయింది. చివరి రోజున అమృత స్నానం ఆచరించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. ఉదయం 5.30 గంటల నుంచే స్నాన ఘాట్టాలు భక్తులతో కిక్కిరిసిపోయారు. చివరి రోజున సుమారు 1.5 కోట్లకు పైగా భక్తులు అమృతస్నానం ఆచరించారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. దీంతో, మహా కుంభమేళా స్నానాలు ఆచరించిన మొత్తం భక్తుల సంఖ్య 66 కోట్లు దాటినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

భక్తుల సంఖ్యలో అనుకున్న స్థాయికి మించి పెరుగుదల నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. చైనా, భారత్ మినహా ఇతర అన్ని దేశాల జనాభా కంటే ఎక్కువ సంఖ్యలో భక్తులు స్నానమాచరించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు చెందిన భక్తులతో పాటు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలకు చెందిన వారు కూడా ఈ మహా క్రతువులో పాల్గొన్నారు. ముగింపు సందర్భంగా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ 'ఎయిర్‌షో' నిర్వహించింది. మహా కుంభమేళా క్షేత్ర గగనతలంలో ఈ ప్రత్యేక ఎయిర్‌షో ఆకట్టుకుంది. చివరి రోజున ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేశారు. అదనపు బలగాలను మోహరించారు.

మహా కుంభమేళా-2025లో ఎంతో మంది సామాన్య వ్యక్తులు సెలబ్రిటీలుగా మారారు. వారిలో ప్రముఖులైన వారిలో మధ్యప్రదేశ్‌కు చెందిన 16 ఏళ్ల మోనాలీసా మొదటి స్థానంలో ఉంటారు. ఈమె పూసలు విక్రయించే ఆవిడ కాగా.. రాత్రికి రాత్రే సెలబ్రిటీగా మారిపోయింది. సోషల్ మీడియాలో ఆమె వీడియోలు ఇంకా వైరల్ అవుతూనే ఉన్నాయంటే ఆమెకు ఎంత క్రేజ్ వచ్చిందో అర్థం చేసుకోవచ్చు. కుంభమేళా ప్రాంగణంలో జనాలంతా ఆమెతో ఫోటోలు తీసుకునేందుకు పోటీ పడ్డారు. అదృష్టం కొద్దీ మోనాలీసాను సినిమా ఛాన్స్ వరించింది. ఆ తర్వాత.. 'ఐఐటీ బాబా' గుర్తింపు తెచ్చుకున్న అభయ్ సింగ్ అనే బాబా కూడా ఫేమస్ అయ్యాడు. ఆయన ఐఐటీ బాంబే ఏరోస్పేస్ ఇంజనీరింగ్ చదివారు. ఆ తర్వాత బాబాగా మారిపోయారు. అందుకే, ఆయనకు ఐఐటీ బాబా అని పిలిచారు.

మహా కుంభమేళాలో అమృత స్నానమైన 'మౌని అమావాస్య' సందర్భంగా జనవరి 29న ఘోర విషాదం చోటుచేసుకొంది. ఎముకలు కొరికే చలిని సైతం లెక్కచేయండా రాత్రి సమయంలో భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రద్దీ నియంత్రణలో వైఫల్యం కారణంగా తొక్కిసలాట జరిగి ఏకంగా 30 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. రాత్రి 1.30గంటల సమయంలో ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనపై ప్రధాని మోదీ, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీగ్ర్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని నింపినప్పటికీ ప్రయాగ్‌రాజ్‌కు భక్తుల సంఖ్య ఏమాత్రం తగ్గలేదు. మరోవైపు, మహా కుంభమేళాకు తరలి వెళ్లే భక్తుల రద్దీ కారణంగా ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో కూడా తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఏకంగా 18 మంది చనిపోయారు.మహా కుంభమేళాలో మొత్తం మూడు సార్లు అగ్నిప్రమాదాలు సంభవించాయి.

కుంభమేళా-2025లో పేద వర్గాల నుంచి రాజకీయ, సినీ, వ్యాపార, ఇతర రంగాలకు చెందిన ఎంతోమంది ప్రముఖులు పాల్గొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కట్టుదిట్టమైన భద్రత నడుమ మహా కుంభమేళా స్నానం ఆచరించారు. క్షణం తీరిక లేకుండా గడిపే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న ప్రయాగ్‌రాజ్ వెళ్లి త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం చేశారు. కోట్లాది మంది భక్తుల మాదిరిగానే తాను కూడా దైవాశ్వీరాదం పొందానని మోదీ వ్యాఖ్యానించారు. ప్రపంచ కుభేరుల్లో ఒకరైన రిలయన్స్ అధినేత ముకేష్ అంబానీ, తన కుటుంబ సభ్యులతో కలిసి మహా కుంభమేళాలో స్నానమాచరించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ పాలి రాష్ట్రాల సీఎంలు, బీజేపీతో పాటు ఇతర రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో మహా కుంభమేళాలో పాల్గొన్నారు.

# మహా కుంభమేళాకు 66.21 కోట్ల మంది భక్తులు..
# రూ. 3 లక్షల కోట్లకు పైగా బిజినెస్!

**పెన్ పవర్ డెస్క్:**యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా మహా శివరాత్రి సందర్భంగా నిన్నటితో ముగిసింది. జనవరి 13న ప్రారంభమై 45 రోజుల పాటు సాగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో 66 కోట్లకు పైగా మంది భక్తులు పుణ్యస్నానం ఆచరించినట్లు సీఎం యోగి ఆదిత్యనాథ్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. గంగా, యమునా, సరస్వతి నదుల త్రివేణి సంగమం వద్ద 66.21 కోట్ల మంది భక్తులు పవిత్ర స్నానంలో పాల్గొన్నారని తెలిపారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో అఖాడాలు, సాధువులు, మహామండలేశ్వర్ల ఆశీర్వాదంతో ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. చరిత్రలో నిలిచిపోయే ఈ మహా కుంభమేళాలో భాగమైన భక్తులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇక ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ద్వారా ఏకంగా రూ. 3లక్షల కోట్లకు పైగా బిజినెస్ జరిగినట్లు తెలుస్తోంది. తద్వారా ఇది దేశంలో అతిపెద్ద ఆర్థిక కార్యక్రమాలలో ఒకటిగా నిలిచింది. కాగా, మహా కుంభమేళా ప్రారంభానికి ముందు సుమారు 40 కోట్ల మంది భక్తులు వస్తారని, దాదాపు రూ. 2 లక్షల కోట్ల వ్యాపార లావాదేవీలు జరుగుతాయని ప్రాథమిక అంచనాలు ఉన్నాయని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సీఏఐటీ) సెక్రటరీ జనరల్, బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ అన్నారు. అయితే, దేశ విదేశాల నుంచి అపూర్వమైన స్పందన కారణంగా ఏకంగా 66.21 కోట్ల భక్తులు పాల్గొన్నారు. దీంతో రూ. 3 లక్షల కోట్లకు పైగా భారీ బిజినెస్ జరిగింది. ఆతిథ్యం, వసతి, ఆహారం, పానీయాల రంగం, రవాణా మరియు లాజిస్టిక్స్, మతపరమైన దుస్తులు, పూజ, హస్తకళలు, వస్త్రాలు ఇతర వినియోగ వస్తువులు వంటి అనేక వ్యాపార రంగాలు పెద్ద ఎత్తున ఆర్థిక కార్యకలాపాలను నిర్వహించాయి. మహా కుంభమేళా జరిగిన ప్రయాగ్‌రాజ్ మాత్రమే కాకుండా దాని పరిధిలోని 100 నుంచి 150 కి.మీ దూరంలో ఉన్న నగరాలు, పట్టణాలకు కూడా భారీ వ్యాపారం జరిగింది. ఇక ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రూ.7,500 కోట్లకు పైగా ఖర్చు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకారం... 14 కొత్త ఫ్లైఓవర్లు, ఆరు అండర్‌పాస్‌లు, 200కి పైగా రోడ్ల విస్తరణ, కొత్త కారిడార్లు, రైల్వే స్టేషన్ల విస్తరణ, ఆధునిక విమానాశ్రయ టెర్మినల్ నిర్మాణానికి ఈ రూ.7,500 కోట్లు ఖర్చు చేశారు. అదనంగా కుంభమేళా ఏర్పాట్ల కోసం ప్రత్యేకంగా రూ.1,500 కోట్లు కేటాయించారు.

# ఆంధ్రకు అంజనీ కుమార్.. క్యాట్‌ను ఆశ్రయించిన అభిలాష బిష్త్

- మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో అంజనీ కుమార్‌ను ఏపీకి వెళ్లాలని కేంద్రహోంశాఖ ఆదేశించింది. కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం అంజనీ కుమార్‌ను రెండు రోజుల క్రితం రిలీవ్ చేసింది. దీంతో ఆయన ఏపీలో రిపోర్టు చేశారు.

**క్యాట్‌ను ఆశ్రయించిన అభిలాష..**

అంజనీ కుమార్‌తో పాటు రిలీవ్ అయిన మరో సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ అభిలాష బిష్త్ క్యాట్‌ను ఆశ్రయించారు. ఏపీలో రిపోర్టు చేయాలన్న డీవోపీటీ ఉత్తర్వులపై స్టే విధించాలని ఆమె కోరారు. ఏపీకు వెళ్లాల్సిందిగా కొద్దిరోజుల క్రితం డీవోపీటీ ఆమెను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమెను క్యాట్‌ను ఆశ్రయించారు.

అభిలాష బిష్త్ పిటిషన్‌పై స్పందించాల్సిందిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు క్యాట్ నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు కౌంటర్ దాఖలు చేయాలని క్యాట్ ఆదేశించింది. ప్రతివాదుల వాదనలు విన్న తరువాత తీర్పు వెల్లడిస్తామని క్యాట్ స్పష్టం చేసింది. అయితే.. అప్పటి వరకు డీవోపీటీ ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఏపీకి వెళ్లి రిపోర్టు చేయాల్సిందిగా అభిలాష బిష్త్ ను క్యాట్ ఆదేశించింది.

# ముగిసిన మహా కుంభమేళా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ట్వీట్

**పెన్ పవర్ డెస్క్:**మహా కుంభమేళా సందర్భంగా పూజల్లో ఏదైనా లోపం ఉంటే గంగా, యమునా, సరస్వతి మాతలు క్షమించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రార్థించారు. అలాగే, ఏర్పాట్ల విషయంలో లోపాలున్నా, భక్తులెవరైనా అసౌకర్యానికి గురైనా మన్నించాలని కోరారు.

మహా శివరాత్రి పండుగ రోజున కుంభమేళా ముగిసింది. 45 రోజుల పాటు జరిగిన ఈ ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకలో 66 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. కుంభమేళా ముగిసిన నేపథ్యంలో నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు.భారతీయుల ఐక్యతకు ఈ కుంభమేళా నిదర్శనంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు విదేశాల నుండి కూడా భక్తులు తరలి వచ్చి పుణ్యస్నానాలు ఆచరించారని తెలిపారు. ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని ఎలాంటి

ఆటంకాలు లేకుండా విజయవంతంగా ముగించడం సులువైన విషయం కాదని ఆయన అన్నారు.అన్ని సవాళ్లను అధిగమించి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిందని ప్రశంసించారు. ఈ ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి, ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధన్యవాదాలు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ కృష్ణా జలాలను తరలించుకుపోతుంటే
# కాంగ్రెస్ ప్రభుత్వం ఆపడం లేదు

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకుపోతోందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. మన నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతుంటే అధికార కాంగ్రెస్ పార్టీ ఈ అన్యాయాన్ని అడ్డుకోవడం లేదని ఆయన విమర్శించారు. గోదావరిపై ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించడం లేదని అన్నారు. కృష్ణా జలాలపై తాము నిలదీసిన తర్వాతే కేఆర్ఎంబీ వద్దకు వెళ్లి ఫిర్యాదు చేశారని తెలిపారు.ఎస్ఎల్‌బీసీ సొరంగంలోకి హరీశ్ రావు, ఇతర బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అనుమతించలేదు. ఈ నేపథ్యంలో వారు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర హక్కులను కాపాడటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఉన్న ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు.ఎస్ఎల్‌బీసీ అంశంపై హరీశ్ రావు మాట్లాడుతూ, సొరంగంలోకి వెళ్లేందుకు తమకు అనుమతి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సహాయక చర్యలకు ఆటంకం కలుగుతుందనే ఉద్దేశంతో తాము ఇన్ని రోజులు ప్రమాదస్థలికి రాలేదని, కానీ ఆరు రోజులు గడిచినా సొరంగంలో చిక్కుకున్న బాధితులపై ఇప్పటికీ స్పష్టత రాలేదని ఆయన అన్నారు. సహాయక బృందాలను సమన్వయం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.

# విశాఖ గీతం యూనివర్సిటీలో మార్చి 5,6 తేదీల్లో కేరీర్ ఫెయిర్

**నాస్కామ్, ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా కెరీర్ ఫెయిర్ నిర్వహణ**

**10వేల మంది యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు**

**కేరీర్ ఫెయిర్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి నారా లోకేశ్**



విశాఖపట్నం గీతం యూనివర్సిటీలో మార్చి 5, 6 తేదీల్లో నాస్కామ్, ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా కెరీర్ ఫెయిర్ నిర్వహించనున్నారు. ఈ కెరీర్ ఫెయిర్‌లో ఐటీ, ఐటీఈఎస్ 49 కంపెనీలతో యువతీ, యువకులకు సుమారు 10వేల ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆవిష్కరించారు. 2024, 2025లో ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ, యువకులు రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నాస్కామ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ఉప్మిత్ సింగ్, నేషనల్ లీడ్ ఉదయ్ శంకర్, ఏపీ లీడ్ ప్రవీణ్ కుమార్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటు వేయలేని పరిస్థితిలో ఏపీ డిప్యూటీ సీఎం...

- మొదటి పేజీ తరువాయి

జిల్లాల నియోజకవర్గాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, ఉత్తరాంధ్ర నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ జరగుతోంది. ఉండవల్లిలోని పోలింగ్ బూత్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఓటు వేయలేకపోయారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కేవలం పట్టభద్రులు మాత్రమే ఓటు వేయాల్సి ఉంటుంది. పవన్ కల్యాణ్ గ్రాడ్యుయేట్ కాదన్న సంగతి తెలిసిందే. అందుకే ఆయన ఈ ఎన్నికల్లో ఓటు వేయలేకపోయారు. మరోవైపు, ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని కోరుతూ పవన్ ఓ వీడియోను విడుదల చేశారు.

## అక్రమ నిర్మాణాలు, బ్యాంకు రుణాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ

- మొదటి పేజీ తరువాయి

ఉత్తర్వుల ప్రకారం, ఆక్యుపేషన్ సర్టిఫికెట్‌పై భవన యజమానుల వద్ద అండర్ టేకింగ్ తీసుకోవాలి. ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఉంటేనే భవనాల్లోకి వచ్చేలా చూడాలి. నిర్మాణం పూర్తయ్యే వరకు ప్లాన్ ప్రదర్శించేలా చర్యలు చేపట్టాలి. ఎప్పటికప్పుడు అధికారులు బిల్డింగ్ ప్లాన్, నిర్మాణాన్ని తనిఖీ చేయాలి.డీవియేషన్ సరిచేసే వరకు ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఇవ్వవద్దు. డీవియేషన్ ఉన్న నిర్మాణాలకు ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఇస్తే చర్యలు తీసుకోవాలి. నివాసయోగ్య ధ్రువపత్రం ఇస్తేనే తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలి. అక్రమ నిర్మాణాలకు ట్రేడ్, బిజినెస్ లైసెన్స్‌లు జారీ చేయొద్దు. జోనల్ ప్లాన్‌లోనూ డీవియేషన్ లేకుండా నిర్మాణాలు ఉండేలా చూడాలి. నివాసయోగ్య పత్రం చూశాకే బ్యాంకులు నిర్మాణాలపై రుణాలు ఇవ్వాలి.

## కోవిడ్ వ్యాక్సిన్ వల్ల చనిపోయిన బాధిత కుటుంబాలకు పరిహారం ఇస్తున్నారా..?

- మొదటి పేజీ తరువాయి

ఇచ్చిన తర్వాత తన భర్త ఆరోగ్యం క్షీణించి చనిపోయాడని, తనకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కేరళకు మిసెస్ సయ్యద్ సుప్రీం కోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ సుప్రీంలో విచారణకొచ్చిన సందర్భంలో ఎక్స్ గ్రేషియాపై కేంద్రం స్పందించాలని ఆదేశించింది.

కరోనా సమయంలోఎమర్జెన్సీ పేరుతో క్లినికల్‌ట్రయిల్స్ లేకుండానే కొవిషీల్డ్ వ్యాక్సిన్ కు కేంద్రం అనుమతి ఇచ్చిందని, దీంతో వ్యాక్సిన్ వేసుకున్న వారిలో దుష్ప్రభావం ఇప్పటికీ ఉందని అవేకెన్ ఇండియా మూమెంట్ ఆరోపించిన సంగతి తెలిసిందే. కొవిషీల్డ్ వ్యాక్సిన్ వేసుకున్న వారిలో గుండెపోటు, క్యాన్సర్, నరాల వ్యాధులు వంటివి వస్తున్నాయని అవేకెన్ ఇండియా మూమెంట్ ప్రతిధులు ఆరోపించారు. ఇప్పటికే చాలామంది మృతి చెందారని, వారికి కేంద్ర ప్రభుత్వంతో పాటు వ్యాక్సిన్ తయారీ సంస్థ నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వంతో పాటు వ్యాక్సిన్ ను ప్రమోట్ చేసిన సెలబ్రెటీలు కూడా సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

## పోసాని కృష్ణ మురళి భార్యను పరామర్శించిన జగన్

- మొదటి పేజీ తరువాయి

కు తరలిస్తున్నారు. పోసాని అరెస్ట్ నేపథ్యంలో ఆయన భార్య కుసుమలతకు వైసీపీ అధినేత జగన్ ఫోన్ చేసి పరామర్శించారు. పోసానికి పార్టీ అండగా ఉంటుందని ఆమెకు ధైర్యం చెప్పారు. 'దేవుడు అంతా చూస్తున్నాడు. మీరు ధైర్యంగా ఉండండి. మీకు అందరం తోడు ఉంటాం' అని తెలిపారు. పొన్నవోలు సుధాకర్ రెడ్డి సహా పార్టీ నాయకులందరినీ కోర్టు వద్దకు పంపించామని చెప్పారు. రాష్ట్రంలో నిరంకుశ పాలన ఎక్కువ రోజులు కొనసాగదని చెప్పారు. జనసేన నేత జోగిమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓబులవారిపల్లె పీఎస్ లో పోసానిపై కేసు నమోదయింది. 196, 353 (2), రెడ్ విత్ 3 (5) సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

# వంశీ, పోసాని బుక్ అయ్యారు...

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ కీలక నేతలకు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే వల్లభనేని వంశీ, పోసాని కృష్ణమురళి, నందిగం సురేశ్ వంటి నేతలు కేసుల్లో బుక్ అయ్యారు. తాజాగా వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ వంతు వచ్చినట్టుంది. వివాదాలకు కేరాఫ్ అడ్రస్ అయిన మాధవ్ కు భారీ షాక్ తగిలింది. గోరంట్ల మాధవ్ ఒక మహిళతో వీడియో కాల్ లో అసభ్యకరంగా వ్యవహరించిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ వ్యవహారంపై ఏపీ మహిళా కమిషన్ మాజీ ఛైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ ఫిర్యాదు మేరకు ఆయనపై కేసు నమోదయింది. 2024 నవంబర్ 2న మాధవ్ పై వాసిరెడ్డి పద్మ ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో... మాధవ్ ఇంటికి పోలీసులు వెళ్లారు. మార్చి 5న విచారణకు హాజరుకావాలంటూ సైబర్ క్రైమ్ పోలీసులు నోటీసులు ఇచ్చారు. మాధవ్ పై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఆయనపై బీఎన్ఎస్ సెక్షన్లు 72, 79 కింద కేసు బుక్ చేశారు. తమ ముందు విచారణకు హాజరై... వివరణ ఇవ్వాలని పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు.

# తానేటి ఏసురత్నం కి గౌరవ డాక్టరేట్ ప్రధానం



**పెనుమంట్ర, పెన్ పవర్, ఫిబ్రవరి 27:** మార్టేరు శివరావుపేట అసిస్ట్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు,సువార్త సేవకుడు ,రెవరెండ్,తానేటి.ఏసురత్నం సామాజిక సేవా,సువార్త పరిచర్యలో భాగంగా ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఫర్ షాలేం ఎపిస్కోపల్ డయో సిస్ గురువారం రాజమండ్రి నగరంలో జరిగిన కాంగ్రిగేషన్లో గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు.అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం సందర్భంగా,ఆచంట నియోజకవర్గం,పాలకొల్లు,తణుకు పరిసర ప్రాంత దైవజనులు,పాస్టర్స్,స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు,రాష్ట్ర జలవనురులశాఖ మంత్రి నిమ్మల.రామనాయుడు,ఎమ్మెల్యే లు పితాని. సత్యనారాయణ,అరిమిల్లి.రాధాకృష్ణ,జడ్పీటీసీ సభ్యులు కర్రి.గౌరి సుభాషిణి,ఎంపీపీ కర్రి.వాసు,వేణుబాబు,పాస్టర్స్ సామ్యూల్ జాన్సన్,సామ్యూల్ రాజు,సాల్మన్ దొర,చిరంజీవి,రాజ్ కుమార్,ప్రేమ్ కుమార్,కిషన్ కుమార్,పీస్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ సెక్రటరి విక్టోరియా భరత్,రత్నం రాస్,కొవ్వూరి.సీత,మట్టా.కుమారి తదితరులు అభినందించారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు


## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ.పెన్ పవర్ ఫిబ్రవరి 27** :తూర్పు – పశ్చిమగోదావరి జిల్లాల పట్టబద్రుల నియోజకవర్గానికి జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియల భాగంగా కాకినాడ శ్రీనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మోడల్ పాఠశాల పోలింగ్ బూత్ నెంబర్ 106లో మధ్యాహ్నం సాధారణ పౌరులతో కలిసి క్యూలైన్ లో నుంచుని ఆయన తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కాకినాడ జిల్లాలో 98 కేంద్రాలను ఉదయం 8 గంటల నుంచి పోలింగ్ ప్రక్రియ చిన్న చిన్న సంఘటనలు మినహా అంతా ప్రశాంతంగా సాగుతుందన్నారు. ఇప్పటివరకు 55 శాతం పోలింగ్ నమోదయిందని, కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ నుంచి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న పోలింగ్ ప్రక్రియ సరళిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాకినాడ అర్బన్ తహశీల్దార్ వి.జితేంద్ర ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలు స్థలాన్ని ఆక్రమించిన దుండగులు






- ప్రభుత్వ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న వృద్ధ దంపతులు
- ఆత్రేయపురం తాహసిల్దార్ కు వినత పత్రం ఇచ్చిన ఫలితం శూన్యం

**ఆత్రేయపురం పెన్ పవర్ ఫిబ్రవరి 27:**మండలంలోని రాజవరం గ్రామంలో వృద్ధురాలికిచ్చిన స్థలాన్ని సైతం ఆక్రమించిన దుండగులు , గాడ నిద్ర వహిస్తున్న అధికారులు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం రాజవరం గ్రామానికి చెందిన నాయుడు నూకమ్మ భర్త వెంకటేశ్వరరావు వీరికి ఒక కుమార్తె 2011 సంవత్సరంలో రాజవరం వాటర్ ట్యాంక్ సమీపంలోని ప్రభుత్వం సెంటున్నర స్థలం ఇచ్చారు.వీరికి ఆర్థిక ఇబ్బందులు కుటుంబ సమస్యలతో సతమతం అవడంతో ఇల్లు కట్టుకుని పరిస్థితి లేక పరాయి పంచన పూరిగుడిసెలో చుట్టూ పరదాలు కట్టుకుని ఉంటున్నారు .
మూడు సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో రేకుల షెడ్డు వేసుకుని ఉండేందుకు స్థలం దగ్గరికి వెళ్ళగా స్థలం ఇరువైపులా ఉన్న వ్యక్తులు స్థలాన్ని ఆక్రమించి నీకు స్థలం లేదు. అంటూ చెప్పడంతో వారు చేసేదేమీ లేక 2023 ఏప్రిల్ 17వ తేదిన
అమలాపురం కలెక్టర్ స్పందన ద్వారా ఫిర్యాదు చేశారు. వెంటనే కలెక్టర్ ఆదేశాలతో స్థలాన్ని
సర్వే చేసి నాయుడు నూకమ్మ కు ఆ స్థలాన్ని అప్ప చెప్పలని ఆదేశాలు జారీ చేశారు.
దీనిపై రాజవరం పంచాయతీ అధికారులు
ఎటువంటి సర్వేలు చేయకుండా
సమస్య పరిష్కారం అయినట్లుగా
నాయుడు నూకమ్మ భర్త వెంకటేశ్వరరావును తాసిల్దార్ కార్యాలయానికి పిలిసి ఫోటో తీసుకుని వేలిముద్రలు వేయించుకుని మీ సమస్య తీరిపోయిందని చేతులు దులుపుకున్నారు. చేసేదేమీ లేక ఆ వృద్ధు దంపతులు వెనుతిరి గారు. ఈ విషయంపై గ్రామంలోని పెద్దలకు చెప్పిన ఎవరూ పట్టించుకోకపోవడంతో తాహసిల్దార్ కార్యాలయానికి వచ్చి ఈ విషయాన్ని తాహసిల్దారు టి. రాజేశ్వరరావుకు విన్నవించుకుని న్యాయం చేయాలని చెప్పగా దరఖాస్తు తీసుకుని ఆయన మీరు వెళ్లిపోండి. సమస్య నిన్ను పరిష్కరిస్తానంటూ చెప్పారు. నెలలు కావస్తున్న ఈ విషయంపై తాసిల్దార్ పట్టించుకోకపోవడంతో కార్యాలయం చుట్టూ ఎన్ని రోజులు తిరిగిన సమస్య పరిష్కారం కావడం లేదు వెంకటేశ్వరరావు వయసు 75 మీదికి రావడంతో అతనికి వచ్చే పింఛన్ ద్వారా వచ్చే డబ్బుతోనే భార్యాభర్తలిద్దరూ జీవనం సాగిస్తున్నారు. అమలాపురం కలెక్టర్ వారి కార్యాలయానికి వెళదామన్నా దారి ఖర్చులు కూడా లేని పరిస్థితి నెలకొంది. ఈ విషయంపై ప్రభుత్వ అధికారులు స్పందించి తక్షణమే వృద్ధురాలు స్థలాన్ని అప్పగించాలని ప్రభుత్వ ఉన్నతాధికారులను వృద్ధ దంపతులు కోరుచున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఓటింగ్





- 77.90 శాతం పోలింగ్
- రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్ప శ్రీ
- రాజవోమంగిలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే శిరీష దేవి

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 27 :** తూర్పు, పశ్చిమగోదావరి ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలు ప్రతిష్టాత్మకమైన పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతమైన వాతావరణంలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్.కల్పశ్రీ పేర్కొన్నారు. ఈసందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ చింతూరు డివిజన్, రంపచోడవరం డివిజన్లో 12 పోలింగ్ స్టేషన్లలో ప్రశాంతంగా శాసనమండలి ఎన్నికలు నిర్వహించడం జరిగిందని అదేవిధంగా 77.90 శాతం పోలింగ్ జరిగిందని ఆమె తెలిపారు. యాటపాక మండలంలో 386 మంది పట్టభద్రుల ఓట్లుండగా పురుషులు 176 మంది, మహిళలు 97 మంది మొత్తం 273 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 70.73 శాతం, కూనవరం మండలంలో 458 మంది పట్టభద్రుల ఓట్లు ఉండగా పురుషులు 219 మంది, మహిళలు 138 మంది మొత్తం 357 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 77.95 శాతం, చింతూరు మండలంలో 388 మంది పట్టభద్రుల ఓట్లు ఉండగా పురుషులు 227
మంది, మహిళలు 84 మొత్తం 311మంది ఓటు హక్కు వినియోగించుకోగా 80.15 శాతం, వి ఆర్ పురం మండలంలో 328 మంది పట్టభద్రుల ఓట్లుండగా పురుషులు 202 మంది, మహిళలు 87 మంది మొత్తం 289 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 88.11 శాతం, మారేడుమిల్లి మండలంలో 256 మంది పట్టభద్రుల ఓట్లుండగా పురుషులు 120 మంది, మహిళలు 96 మొత్తం 216 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 84.38 శాతం, వై. రామవరం లోయర్ లో 185 మంది పట్టభద్రుల ఓట్లుండగా పురుషులు 89 మంది, మహిళలు 59 మంది మొత్తం 148 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 80.00 శాతం,వై.రామవరం అప్పర్ లో 25 మంది పట్టభద్రుల ఓట్లు ఉండగా పురుషులు 18 మంది, మహిళలు 7 మంది ఓటర్లు మొత్తం 25 మంది హక్కు ఓటు హక్కు వినియోగించుకోగా 100.00 శాతం,అడ్డతీగల మండలంలోని 475 మంది పట్టభద్రుల ఓట్లు ఉండగా పురుషులు 240 మంది, మహిళలు 137 మంది మొత్తం 377 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 79.37, రాజవొమ్మంగి మండలంలో 670 మంది పట్టభద్రుల ఓట్లుండగా పురుషులు 333 మంది, మహిళలు 172 మంది మొత్తం 505 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 75.37 శాతం, గంగవరం మండలంలో 326 మంది పట్టభద్రుల ఓట్లు ఉండగా పురుషులు 154 మంది, మహిళలు 102 మంది మొత్తం 256 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 78.53 శాతం, రంపచోడవరం మండలంలో 742 మంది పట్టభద్రుల ఓట్లు ఉండగా పురుషులు 324 మంది, మహిళలు 232 మంది మొత్తం 556 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 74.93 శాతం, దేవీపట్నం మండలంలోని 430 మంది పట్టభద్రుల ఓట్లు ఉండగా పురుషులు 190 మంది, మహిళలు 134 మంది మొత్తం 324 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 75.35 శాతం ఓటర్లు వినియోగించుకున్నారని సబ్ కలెక్టర్ తెలిపారు. రంపచోడవరం డివిజన్లోని, చింతూరు డివిజన్లోని మొత్తం 12 పోలింగ్ కేంద్రాలలో 4669 ఓట్లకు గాను పురుషులు 2292 మంది, మహిళలు 1345 మంది పట్టభద్రులు తమ తమ ఓటు హక్కును మొత్తం 3637 మంది వినియోగించుకున్నారని అదేవిధంగా మొత్తం 77.90 శాతం ఓట్లు పోల్ అవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. అదేవిధంగా ఈరోజు ఉదయం రంపచోడవరం జూనియర్ కాలేజీ లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని సబ్ కలెక్టర్ పరిశీలించడం జరిగింది. రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి రాజవొమ్మంగి లో తన ఓటు హక్కును ఓటర్లతో పాటు క్యూ లైన్ లో నిలబడి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సబ్ కలెక్టరు వెంట రంపచోడవరం తాసిల్దార్ రామకృష్ణ ఎంపీడీవో యస్. శ్రీనివాసరావు దొర, సిడిపిఓ సంధ్యారాణి,డిప్యూటీ తాసిల్దార్లు సత్యనారాయణ, జిలాని, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిహెచ్ నిర్మల కుమారి తదితరులు పాల్గొన్నారు.





## జగ్గంపేటలో ఎమ్మెల్సీ ఎన్నికల శిబిరాన్ని సందర్శించిన తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 27 :** ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా గురువారం జగ్గంపేటలోని పోలింగ్ కేంద్రాల వద్ద శిబిరాలను జనసేన జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ సందర్శించారు. పోలింగ్ సరళి విధివిధానాలపై చర్చించారు. ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు వచ్చేలాగా జనసేన నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని వారికి సూచించారు. ఎన్నికపై దిశా నిర్దేశం చేశారు. ఆయన వెంట జనసేన నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు దాడి....



**దేవీపట్నం,పెన్ పవర్,ఫిబ్రవరి27:**మండలంలో దేవారం,చిన్న భీంపల్లి గ్రామాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నాటు సారాయి తయారీకి సిద్ధంగా ఉన్న 1600 లీటర్ల పులిసిన బెల్లపు వూటను ధ్వంసం చేసి మూడు కేసులు నమోదు చేయడం జరిగింది అని మరియు ఎస్ రామన్నపాలెం గ్రామంలో దాడులు చేసి పది లీటర్ల నాటు సారాయిని స్వాధీన పరుచుకొని ఒక ముద్దాయిని అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపినారు.నవోదయం కార్యక్రమం మొదలైన కారణం చేత సదరు పాత నేరములలో ముద్దాయిలను బైండ్ ఓవర్ చేయించడం జరుగుతుందన్నారు.మరియు సదరు పాత ముద్దాయిలను నాటు సారాయి తయారీ కాకుండా వేరే వృత్తులు ఎంచుకొనుటకు ప్రోత్సహించడం జరుగుతుంది. మరియు కొత్తవారు ఎవరు నాటు సారా తయారీలోకి రాకుండా అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుంది ఒకవేళ ఎవరివద్దనైనా నాటు సారాయి సంబంధిత సమాచారం ఉన్న యెడల రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్ నకు సమాచారం అందించగలరని మరియు సమాచారం ఇచ్చిన వారి వివరములు గోప్యంగా ఉంచబడతాయని రంపచోడవరం ఎక్సైజ్ సీఐ శ్రీధర్ తెలిపారు.ఎవరైనా నాటు సారాయి తయారుచేసిన అమ్మిన లేదా రవాణా చేసిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపినారు.

# ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్...

- దేవీపట్నంలో 75% నమోదైన పోలింగ్..
- తహసిల్దార్ కే.సత్యనారాయణ..

**దేవీపట్నం,పెన్ పవర్,ఫిబ్రవరి27:** మండలంలో ఇందుకూరుపేట జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ పిఎస్ నెంబర్ 12 పోలింగ్ కేంద్రం నందు జరిగిన పట్టభద్రుల గ్రాడ్యుట్స్ ఎమ్మెల్సీ ఓటింగ్ శాతం 75.34 నమోదవడం జరిగిందని ఉదయం 8 గంటల నుంచి నాలుగు గంటల వరకు జరిగిన పోలింగ్ లో 430 మంది ఓటర్లకు గాను 324 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని దీనిలో 190 పురుషులు,134 మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందని పోలింగ్ కేంద్రం వద్ద ఏ టువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సై కే.షరీఫ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు పటిష్టంగా నిర్వహించడం జరిగిందని తాసిల్దార్ కే సత్యనారాయణ తెలియజేశారు మొత్తం ఓటింగ్ 324 మంది వినియోగించుకున్నారని ఎన్నికల అధికారి సురేష్ తెలియజేశారు పటిష్టమైన పోలీసు భద్రత మధ్య సీలు వేసిన ఓటింగ్ బాక్సులను ఎన్నికల పర్యవేక్షణ అధికారి సిడిపిఓ డి.సంధ్యారాణి,ఎస్ఐ కే షరీఫ్ ఎన్నికల అధికారి సురేష్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులో రంపచోడవరం తరలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డిఎన్ రత్నకుమారి,వీఆర్వో ఉదయ్ కాంత్,మండల రెవెన్యూ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 27:**ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలను పురస్కరించుకుని మండల కేంద్రమైన ఆలమూరులో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద గురువారం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. పెదపళ్ల పీహెచ్సీ వైద్యాదికారి డి.సాయికిషోర్ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ (83), స్త్రీశక్తి భవనం (84), మండల విద్యాశాఖ (85) కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన ఈఉచిత వైద్య శిబిరాలను తహసీల్దార్ కెజె.ప్రకాష్‌బాబు, హెల్త్ ఎడ్యుకేటర్ ఏవివి.రాజా పరిశీలించారు. ఓటు వేసేందుకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ఓటర్లకు వైద్యారోగ్య సేవలను అందించారు. వైద్యారోగ్య ప్రతినిధులు కె.శ్వేత, పి.జయమణి, ఎస్.సంధ్యారాణి, ఈ వరలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్లు కె.సత్యనారాయణ, రామన్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఆర్డీవో మల్లిబాబు



**కాకినాడ.పెన్ పవర్ ఫిబ్రవరి 27 :**తూర్పు – పశ్చిమగోదావరి జిల్లాల పట్టబద్రుల నియోజకవర్గానికి జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో ఆర్డీవో మల్లిబాబు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియలో భాగంగా కాకినాడ రోడ్లు భవనాల శాఖ కార్యాలయంలో సాధారణ పౌరులతో కలిసి క్యూలైన్ లో నుంచుని ఆయన తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ మేయర్ దంపతులు




**కాకినాడ.పెన్ పవర్ ఫిబ్రవరి 27 :** తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్ వారి కుటుంబ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయం కోసం ఆమె తుని నియోజక పరిశీలకురాలుగా వ్యవహరించి విస్తృతంగా పర్యటించి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు సమిష్టి నాయకత్వంలో చేస్తున్న అభివృద్ధి పనులే కూటమి అభ్యర్థికి విజయాన్ని చేకూరుస్తాయని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో గ్రాడ్యుయేట్ సమస్యలైన ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బత్తుల







**సీతానగరం, పెన్ పవర్, ఫిబ్రవరి:27:**రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఉభయగోదావరి జిల్లాల పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖరం గెలుపు కోసంఎన్డీఏ శ్రేణులతో సమన్వయంతో, సమిష్టిగా ముందుకెళుతూఎన్నికలు జరుగుతున్న సీతానగరం మండల కేంద్రాలను హై స్కూల్లో ఎన్డీఏ శ్రేణులతో కలిసి సందర్శించి, పోలింగ్ శాతాన్ని పరిశీలించి పోలింగ్ జరుగుతున్న తీరును ఎన్నికల అధికారిని అడిగి తెలుసుకున్నారు, అలానే అధిక శాతం ఓటింగ్ జరిగేలా ప్రతి గ్రామం నుండి పట్టభద్రులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకుని పేరాబత్తుల రాజశేఖరం గెలుపు కోసం అందరూ కృషి చేయాలని ఎన్డీఏ శ్రేణులకు సూచనలు, సలహాలు ఇచ్చారు.

ఈ ఎన్నికల శిబిరంలో వీరి వెంట జనసేన, తెలుగుదేశం, బిజెపి రాష్ట్ర స్థాయి, జిల్లాస్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయి సీనియర్ నేతలు పలువురు ఆయా పార్టీల కార్యకర్తలు,సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీర బాబు, పట్టబద్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల శిబిరాలను సందర్శించిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



**కాకినాడ.పెన్ పవర్ ఫిబ్రవరి 27 :**కాకినాడ సిటీ నియోజకవర్గ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఉభయగోదావరి జిల్లాల పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖరం గెలుపు కోసం ఎన్డీఏ శ్రేణులతో సమన్వయంతో, సమిష్టిగా ముందుకెళుతూ ఉదయం నుండే ఎన్నికల జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను ఎన్డీఏ శ్రేణులతో కలిసి సందర్శించి, పోలింగ్ శాతాన్ని పరిశీలించి పోలింగ్ జరుగుతున్న తీరును ఎన్నికల అధికారిని అడిగి తెలుసుకున్నారు, అలానే అధిక శాతం ఓటింగ్ జరిగేలా పట్టభద్రులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకుని పేరాబత్తుల రాజశేఖరం గెలుపు కోసం అందరూ కృషి చేయాలని ఎన్డీఏ శ్రేణులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్, డివిజన్, స్థాయి నాయకులు కూటమి కార్యకర్తలు, పట్టబద్రులు పాల్గొన్నారు.

# రాజశేఖర్ గెలుపు ఖాయం..

### అనపర్తి లో ఓటు హక్కును వినియోగించుకున్న నల్లమిల్లి..

**అనపర్తి,పెన్ పవర్,ఫిబ్రవరి 27:** రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలని ఆలోచనతో ఉన్న పట్టభద్రులు కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ భారీ గా ఓటు చేశారని ఆయన గెలుపు ఖాయమని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం అనపర్తి ఎండిఓ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులు ఆయన తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో అధోగతి పాలు %జష్ట్రశ్రీవఅస్త్రవ% రాష్ట్రాన్ని పునర్ నిర్మించడం కోసం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారన్నారు. గడచిన ఐదేళ్లలో రాక్షస పాలన చేసిన జగన్ పుణ్యమా అంటూ గడచిన సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు కూటమికి అదేవిధంగా ఇప్పుడు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి ప్రభుత్వం బలపరుస్తున్న అభ్యర్థులకు భారీ విజయం దక్కుతుందన్నారు. అనంతరం ఆయన అనపర్తి లో ఏర్పాటు చేసిన మూడు పోలింగ్ బూత్లను పరిశీలించి పోలింగ్ సరళిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే బిక్కవోలు రంగంపేట పెదపూడి మండలాల పోలింగ్ సరళిని పరిశీలించి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలంటూ పట్టభద్రులను అభ్యర్థించారు.




# కలవచర్లలో భారీ అన్న సమారాధన



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 27:**మండలంలోని కలవచర్లలో మహా శివరాత్రి ముగింపు ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం భారీ అన్న సమారాధ జరిగింది. అతి పురాతన విగ్రహంతో కొలువై ఉన్న శివాలయం వద్ద గ్రామస్తుల సహకారంతో ఆలయ కమిటీ ఈఅన్న సమారాధనను పిండివంటలతో ఏర్పాటు చేసింది. పరిసర ప్రాంతాల నుంచి సుమారు నాలుగువేల మంది భక్తులు విచ్చేసి ఈఅన్న సమారాధనను అత్యంత భక్తి శ్రద్ధలతో స్వీకరించారు. అనంతరం భక్తులు ఆలయాన్ని సందర్శించి దేవతామూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈసందర్భంగా నిర్వహించిన పలు ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. అలాగే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఏకాహం పూర్తయ్యింది. అలాగే ఆలమూరులో గత ఐదు రోజుల నుంచి జరుగుతున్న శ్రీవిక్రమ భట్టీశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవాలు ముగింపు సందర్భంగా భక్తులకు పానకాన్ని పంపిణీ చేశారు.

# విద్యుత్ సరఫరా నిలిపివేత...

**అడ్డతీగల, పెన్ పవర్, ఫిబ్రవరి 27:** శుక్రవారం 33 కె.వి గంగవరం ఫీడర్ చెట్లు కొమ్మలు నరకడానికి నిమిత్తం అడ్డతీగల, వై. రామవరం, రాజవొమ్మంగి.మండలాలకు విద్యుత్ లైన్ల మారమ్మతులు దృష్ట్యా, పరిసర ప్రాంతాలకు ఉ.08.00 గం. నుండి మ.12:30 గం.వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది అని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. గాబ్రియల్ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరంచ వలసిందిగా ఆయన కోరారు.

## పేరా బత్తుల రాజశేఖర్ గెలుపు ఖాయం




**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి 27 :**ఉభయగోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ గెలుపు ఖాయమని పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు అన్నారు. గురువారం జీలుగుమిల్లి పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ కు ప్రజా సమస్యలపై అవగాహన ఉందని అన్నారు. కూటమి బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకునే బాధ్యత మన పైన ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి రాజశేఖర్ ని గెలిపిస్తుందని అన్నారు .ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము ,మాజీ జెడ్పిటిసి బి రాజబాబు, టిడిపి సీనియర్ నాయకులు పదం వెంకటకృష్ణ ,తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు



**గోపాలపురం,పెన్ పవర్ ఫిబ్రవరి 27 :**ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గురువారం ప్రశాంతంగా ముగిసాయి.కూటమి ప్రభుత్వం తరఫున పేరాబత్తుల రాజశేఖర్ పోటీ చేసిన విషయం తెలిసిందే కాక టిడిపి,జనసేన,బిజెపి నాయకులు అభ్యర్థి విజయానికి విశేషంగా కృషి చేశారు.అయితే ఎన్నికల సందర్భంగా ఆయా పార్టీల నాయకులు వేరువేరుగా శిబిరాలు ఏర్పాటు చేసుకుని ఓటు వేయడానికి వచ్చే ఓటర్లకు పోలింగ్ కేంద్రం నంబర్ తో పాటు ఓటు వేసే విధానం గురించి వివరిస్తూ ఉండేవారు.ఎప్పుడూ లేనివిధంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకులు విల్లూరి పెంటల రాజు,తిరుమలనాధుని నరసింహ ప్రసాద్,బొడ్డు వీర రాఘవులు వంటి వారు ఎన్నికల కేంద్రం సమీపంలో ఉంటూ ఓటర్లకు ఓటు వేసే విధానం పై అవగాహన కల్పించేవారు.మొత్తం మీద ఎన్నికలు ప్రశాంతంగా ముగిస్తాయి.

# పట్టభద్రుల పోలింగ్ ప్రశాంతం

- 77.55 పోలింగ్ నమోదు
- ఆర్‌డీఓ శ్రీకర్ పోలింగ్ బూత్‌ల పరిశీలన



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 27:**మండల కేంద్రమైన ఆలమూరులో గురువారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతత వాతావరణంలో 77.55 శాతం మేర పోలింగ్ జరిగింది. మండల ప్రజా పరిషత్ కార్యాలయం, స్త్రీశక్తి భవనం, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈమూడు పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు (పీఓ) వి.శివరామ్‌కుమార్, జిఎస్ఆర్ శాస్త్రి, కెవివి,సత్యనారాయణ ఆధ్వర్యంలో 12 మంది అధికారులు, 36 మంది రెవెన్యూ, పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తించారు. మండల వ్యాప్తంగా 1960 మంది ఓటర్లు ఉండగా 1520 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కొత్తపేట ఆర్‌డీఓ పి.శ్రీకర్ మండలంలోనున్న మూడు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలను అందజేశారు.ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన ఈఎన్నికల పక్రియలో మధ్యాహ్నం 12 గంటలకు 36.17 శాతం, రెండు గంటలకు 59.89 శాతం పోలింగ్ జరగగా 77.55 శాతం వద్ద ముగిసింది. తహసీల్దార్ కెజె.ప్రకాస్‌బాబు, ఎస్సై ఎం,అశోక్, ఎంపీడీఓ ఏ రాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఉపాధి కూలీ మృతికి ఎమ్మెల్యే పితాని సంతాపం

**పెనుమంట్ర, పెన్ పవర్,ఫిబ్రవరి–27:**
మండలంలోని దేవ గ్రామంలో ఉపాధి హామీ పని చేస్తున్న దొంగరావిపాలెం నివాసి పిల్లి లక్ష్మీ ఆకస్మిత మృతి (హార్ట్ ఎటాక్) పట్ల ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబానికి అండగా ఉంటానని పితాని తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలు కల్పిస్తానని పితాని అన్నారు. పితాలి ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియపరిచినారు.

# నూరు శాతం ఎమ్మెల్సీ ఓటింగ్





వై రామవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 27: మండలంలోని ఏడో నెంబర్ పోలింగ్ బూత్ లో నూరు శాతం గ్రాడ్యుయేట్లు ఎమ్మెల్సీ ఓటింగ్ లో పాల్గొన్నారని సెక్టార్ అధికారి కె. తాతబ్బాయి దొర తెలిపారు.

మండలంలో లోయర్ పార్ట్ లో ఎంపీపీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నెంబర్ 6 లో 148 మంది గ్రాడ్యుయేట్లు ఓటు హక్కు వినియోగించుకున్నారని ఏ ఈ ఆర్ వో పి. వేణుగోపాల్ తెలిపారు. అదేవిధంగా డొంకరాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ నెంబర్ 7లో 25 మంది గ్రాడ్యుయేట్ లు ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఏ విధమైన అవాంతరాలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ముగిసిందని ఏ ఈ ఆర్ వో తెలిపారు. బూత్ నెంబర్ ఆరులో ప్రొసైడింగ్ ఆఫీసర్గా ఆర్. వి. వి. సత్యనారాయణ, ఏపీవోగా, ఓ పి ఓ లుగా రామ్ చరణ్ పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వైరామవరం ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

**ఓటు హక్కు వినియోగించుకోకుండా నిరాశతో వెనుదిరిగిన గ్రాడ్యుయేట్ ఓటర్లు**

మండలంలోని లోయర్ పార్ట్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నెంబర్ 6 లో పలువురు గ్రాడ్యుయేట్లు ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోకుండా విచారంతో వెను తిరిగారని, ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం ఫోన్ చేసి రమ్మన్నారని తెలిపారు. వ్యయ ప్రయాసల కోర్చి ఓటు వేయడం కోసం వస్తే తమను పట్టించుకున్న దాఖలాలు లేవని, తమ సమస్యను పరిష్కరించలేదని ఆరోపిస్తూ,దీనికి నిరసనగా తాము ఓటు హక్కు వినియోగించుకోకుండా వెను తిరిగి వెళ్ళిపోయారాని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ విషయమై స్థానిక నాయకులను ప్రశ్నిస్తే అదిస్టానం కొందరిని ఎంపిక చేసి ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారని తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

**కూనవరం,పెన్ పవర్,ఫిబ్రవరి 27.**పట్టభద్రుల తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం నందు పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.మండల తాసిల్దార్ కే శ్రీనివాస్ ను వివరణ కోరగా మండలంలో నందు పట్టభద్రుల ఓటు హక్కును పురుషులు 271 మంది మహిళలు187 మొత్తం 458 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉందని తెలిపారు.ఓటు హక్కును పురుషులు 219,మహిళలు138 మంది మొత్తం 357 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని,మండలంలో పోలింగ్ 77.94 శాతం నమోదు అయిందని తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ముగియటంతో సంతోషం వ్యక్తపరిచారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల శిబిరాలను సందర్శించిన ఎమ్మెల్యే నెహ్రూ





**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 27:** జగ్గంపేటలో 13, 14, 15 పోలింగ్ కేంద్రాల వద్ద ఎమ్మెల్సీ ఎన్నికల శిబిరాలను గురువారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఎన్డీఏ శ్రేణులతో కలిసి సందర్శించారు. పోలింగ్ సరళి పై ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకుని, ఓటింగ్ శాతంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధిక శాతం ఓటింగ్ జరిగేలా చూడాలని పార్టీ శ్రేణులకు సూచనలు ఇచ్చారు. ఉదయం నుంచి టిడిపి శ్రేణులను అప్రమత్తం చేసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపు సునాయాసంగా దక్కేలా సూచనలు, సలహాలు, ఇచ్చారు. ఎన్నికల నియమావళిని గౌరవిస్తూ, ఎన్నికల సంఘం వారికి, పోలీసులకు సహకరించాలని శ్రేణులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, బుర్రి సత్తిబాబు, రేఖ బుల్లి రాజు, వేములకొండ జోగారావు, ముసిరెడ్డి నాగేశ్వరరావు, పీలా మహేష్, మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు నకిరెడ్డి సూర్యవతి అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో ఎమ్మెల్సీ 72.57 శాతం పోలింగ్



**పెనుమంట్ర, పెన్ పవర్, ఫిబ్రవరి 27:**పెనుమంట్ర మండలంలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎం.ఎల్.సి ఎన్నికల నిమిత్తం
గురువారం జరిగిన పోలింగ్ 72.57 శాతం నమోదు అయ్యిందని మండల తహసీల్దార్ వై.రవికుమార్ తెలిపారు.పోలింగ్ ముగిసిన సాయంత్రం 4 గంటలకు వేళకు మండలం లోని మూడు పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 2,133 మంది ఓటర్లు ఉండగా అందులో 1,548 మాత్రమే తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు.
కాగా కొందరు ఎలాంటి వ్యక్తి గత గుర్తి%శీ%పు కార్డు లేకుండా రావడం, వారిని సిబ్బంది బయట నుంచే పంపించడం అక్కడక్కడా కనిపించింది.పెనుమంట్ర హై స్కూల్ వద్ద పోలింగ్ బూత్ వద్ద ఓటర్లను లైన్ లో నిలబెట్టకుండా, అరుగు మీద వేసిన కుర్చీల్లో కూర్చో బెట్టి, వారిని వరుసగా ఓటు హక్కు వినియోగించుకొనేలా చేయడం విశేషం అని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## శాస్త్రీయ నృత్య పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన సత్య ప్రణవికి సత్కారం



**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 26:** ఈనెల 22వ తేదీన విజయవాడలో సంస్కార భారతి, సుమధుర కళానికేతన్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి శాస్త్రీయ నృత్య పోటీలలో 361 మంది చిన్నారులు నృత్య ప్రదర్శనలు ఇవ్వగా ప్రథమ బహుమతి సాధించిన జగ్గంపేట కు చెందిన చిరంజీవి యడ్లపల్లి సత్య ప్రణవిని గురువారం జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శాలువాతో ఘనంగా సత్కరించి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గంపేట శ్రీ సీతారత్న లలిత కళ నృత్య నికేతన్ లో నాట్యాచారిణి ముల్లపూడి విజయలక్ష్మి వద్ద నృత్యం నేర్చుకుని చిన్న వయసులోనే రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనపరిచిన సత్య ప్రణవి మరెన్నో ఉన్నత ప్రదర్శనలిచ్చి జగ్గంపేట ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, సుంకవిల్లి రాజు, బద్ది సురేష్, బత్తులస్వామి, దాట్ల సుబ్బరాజు, ముల్లపూడి ఈశ్వరి, చిన్నారి తల్లిదండ్రులు యడ్లపల్లి రాజేష్, సూర్య కళ తదితరులు పాల్గొన్నారు.

## కిర్లంపూడి మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం.





**-1060 మంది పట్టభద్రులు ఓటు హక్కు వినియోగం.**

**కిర్లంపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 27:** ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నిక కిర్లంపూడి మండలంలో ప్రశాంతంగా ముగిసింది. మండలం మొత్తం మీద 1458 మంది పట్టభద్రుల ఓట్లు పోలింగ్ ప్రక్రియకు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో 34,ఎంపీడీఓ కార్యాలయంలో 35,పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాలలో ఎన్నికల అధికారులుగా తహసీల్దార్ జె.చిరంజీవి, ఎంపీడీఓ బావిశెట్టి హరికృష్ణ వ్యవహరించారు. 34 పోలింగ్ కేంద్రంలో 725 మంది పట్టభద్రుల ఓట్లకు గాను 541 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 35 పోలింగ్ కేంద్రంలో 733 పట్టభద్రుల ఓట్లకు గాను 519 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలం మొత్తం మీద 1458 పట్టభద్రుల ఓట్లు ఉండగా 1060 మంది పట్టభద్రులు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు.జిల్లా సహాయ కలెక్టర్ భావన పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు.కిర్లంపూడిలో పోలింగ్ కేంద్రాలను పెద్దాపురం డిఎస్పి శ్రీహరిరాజు తమ సిబ్బందితో పర్యవేక్షించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

## జగ్గంపేటలో పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన అడిషనల్ ఎస్పీ

**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 28**: జగ్గంపేటలో ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ కేంద్రాలను గురువారం ఉదయం అడిషనల్ ఎస్పీ ఎంజెవి భాస్కర్ రావు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలు చోటుచేసుకోకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్, జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాథరావు ఉన్నారు. అలాగే పోలింగ్ కేంద్రాలను పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణి పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.




## కలెక్టర్ ను కలిసిన ఏపీ ఎన్జీవో సంఘ నేతలు




**కాకినాడ.పెన్ పవర్ ఫిబ్రవరి 27 :** మార్చి 8వ తారీఖున జరగబోవు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీ ఎన్జీవో సంఘ నేతలు జిల్లా కలెక్టర్ షన్మోహన్ ను కలిసారు. మహిళా దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేయుచున్న మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహణతోపాటు మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. అలాగే మహిళలకు ఆటల పోటీలు నిమిత్తం మార్చి 5, 6 తేదీలలో రెండు రోజులు మహిళా ఉద్యోగులకు ప్రత్యేక సెలవు దినములుగా ప్రకటించేందుకు కూడా అనుమతి ఇచ్చారు.ఈ ఆటల పోటీలను స్పోర్ట్స్అథారిటీ ఆఫ్ ఇండియా గ్రౌండ్స్ లో కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించేందుకు కూడా అంగీకరించారు. ఈ మేరకు అనుమతి కొరకు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎన్జీఓ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు రామ్మోహన్రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోశాధికారి వై పద్మ మీనాక్షి, ఉపాధ్యక్షులు సరేలే చంద్ర రావు, జిల్లా ఉమెన్స్ వింగ్ అధ్యక్షురాలు సుజాత, కన్వీనర్స్ దేవి, దుర్గా, లక్ష్మీ, భారతి ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం తథ్యం

- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 26:** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మాట్లాడారు. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయన్నారు. ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రతి ఒక్క పట్టభద్రుడికి తెలుగుదేశం పార్టీ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో 9 పోలింగ్ బూత్ లు ఉన్నాయని మొత్తం 6250 మంది ఓటర్లు ఉండగా 4,615 ఓటు హక్కు వినియోగించుకున్నారని జగ్గంపేట నియోజకవర్గంలో 74 శాతం పోలింగ్ నమోదయిందన్నారు. ఓటింగ్ సరళిని బట్టి కుటమి అభ్యర్థి రాజశేఖర్ ఎన్నికల కౌంటింగ్ వరకు వేచి చూడవలసిన అవసరం లేదని ఆయన గెలుపు తథ్యం అని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, సుంకవిల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎఫ్ అభ్యర్థికి ఓటు వేసిన ప్రతి ఒక్క పట్టభద్రునికి ధన్యవాదాలు

**వై రామవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 27:** బుధవారం జరిగిన ఎం ఎల్ సి ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థికి అభిమానంతో ఓటు వేసిన ప్రతి ఒక్కరికి సిపిఎం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మండల నాయకుడు కే.శాంతి రాజు తెలిపారు.

పోలింగ్ బూత్ నెంబర్ ఆరులో 148 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారని శాంతి రాజు తెలిపారు.బుధవారం జరిగిన పట్టభద్రుల ఎంఎల్ సి ఎన్నికలు సజావుగా జరగడానికి సహకరించిన తహసిల్దార్ పి. వేణుగోపాల్, రెవెన్యూ సిబ్బందికి,పోలింగ్ సిబ్బందికి, ఎస్సై రామకృష్ణ, పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు శాంతి రాజు తెలియజేశారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్.

**నియోజకవర్గంలో సుమారు 70 శాతం పోలింగ్..**

**అనపర్తి,పెన్ పవర్,ఫిబ్రవరి 27 :** పట్టభద్రుల నియోజకవర్గానికి గురువారం జరిగిన ఎన్నికలలో పోలింగ్ ప్రశాంతంగా సాగింది. అనపర్తి, బిక్కవోలు, రంగంపేట, పెదపూడి మండల కేంద్రాలలో ఏర్పాటుచేసిన 11పోలింగ్ స్టేషన్లలో ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా సాగింది. అనపర్తి మండలంలోని 2349 ఓట్లకు గాను 1676 ఓట్లతో 71.35శాతం, బిక్కవోలు మండలం లో 1929 ఓట్లకు గాను 1283 ఓట్లతో 66.51శాతం, రంగంపేట మండలం లో 1289 ఓట్లకు గాను 1046 ఓట్లతో 81.15శాతం, పెదపూడి మండలంలో 2489 ఓట్లకు గాను 1702 ఓట్లతో 63.38శాతం నమోదయింది.

నాలుగు మండలాల సరాసరి ఓటింగ్ శాతం 70.84శాతంగా నమోదయింది. అనపర్తి ఎంపీడీవో రామకృష్ణారెడ్డి తహసిల్దార్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అనపర్తి సిఐ, ఎస్ఐలు సుమంత్, శ్రీను నాయక్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. కూటమి అభ్యర్థిగా రంగంలోకి దిగిన పేరా బత్తుల రాజశేఖర్ మద్దతుగా కూటమి నేతలు పోలింగ్ కేంద్రాల వద్ద మోహరించారు. సాధారణ ఎన్నికల మాదిరిగానే ఒక్క ఓటు కూడా వృధా కాకుండా గ్రామాల్లో కూటమి కార్యకర్తలు ఓటర్ లను జాగృతం చేసి కేంద్రాలకు తరలించడంలో కృతకృతులయ్యారు. ప్రతిపక్ష అభ్యర్థులు లేకపోవడంతో ఇంచుమించుగా ఓటింగ్ విధానం ఏకపక్షంగా సాగిందని విశ్లేషకులు చెబుతున్నారు.



# విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

## ఉపాధి హామీ ఏపీవో ప్రకాష్

**గంగవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 27:**మిగిలి పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ ఎం ప్రకాష్ హెచ్చరించారు . గురువారం స్థానిక ఉపాధి హామీ పథకం కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి వంద రోజులు పని దినాలు కల్పించకపోతే సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. 60 రోజులు పని దినాలు పూర్తి చేసుకున్న అన్ని జాబ్ కార్డు దారులు లు 100 రోజులు పూర్తి చేసుకునేల అవగాహన పరచి పనులకు వచ్చేలా చూడాలన్నారు.

ఫిజికల్ కంప్లీట్ లో వున్న 100 ఫారం పండ్లు కాక మిగిలిన 68 ఫారం ఫండ్స్ అన్ని మార్చ్ 10 వ తేదీ కి పని పూర్తి అయ్యేలా చూడాలన్నారు. మంజూరైన అన్ని సోక్ పిట్ లు మొదలుపెట్టి వాటిని పని పూర్తి చేసి కంప్లీట్ చెయ్యాలని సూచించారు. 60-99 రోజుల మధ్య ఉన్న జాబ్ కార్డు దారులు అందరికీ 100 రోజులు పని పూర్తి అయ్యేటట్టు చూడాలన్నారు.



పనుల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ జేఈ పద్మనాభం, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

# ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ఏకపక్షమే..

-జగ్గంపేట ఎమ్మెల్యే,టీటీడీ పాలకవర్గ సభ్యులు జ్యోతుల నెహ్రూ.





**కిర్లంపూడి, పెన్ పవర్ ఫిబ్రవరి27:** ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్నిక ఏకపక్షమేనని,ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖర్ పేరు వెల్లడించినప్పుడే విజయం ఖాయమైందని జగ్గంపేట ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గ సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. కిర్లంపూడి లో జరుగుతున్న ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ ప్రక్రియను ఆయనతోపాటు కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ లు పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ శాతాన్ని పరిశీలించి పోలింగ్ జరుగుతున్న తీరును ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామం నుండి పట్టభద్రులు తప్పనిసరిగా వచ్చి ఓటు హక్కు వినియోగించుకునేలా మండలంలోని ఆయా గ్రామాల కూటమి నాయకులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ఏకపక్షమే..

-జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్.





**కిర్లంపూడి, పెన్ పవర్ ఫిబ్రవరి27:** ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్నిక ఏకపక్షమేనని,ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖర్ పేరు వెల్లడించినప్పుడే విజయం ఖాయమైందని జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అన్నారు. ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ ప్రక్రియ పరిశీలన కోసం మండల కేంద్రమైన కిర్లంపూడి చేరుకున్నారు.ఈ సందర్భంగా పోలింగ్ శాతాన్ని పరిశీలించి పోలింగ్ జరుగుతున్న తీరును ఎన్నికల అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామం నుండి పట్టభద్రులు తప్పనిసరిగా వచ్చి ఓటు హక్కు వినియోగించుకునేలా మండలంలోని ఆయా గ్రామాల కూటమి నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ ఫిజికల్లీ ఛాలెంజెడ్ పర్సన్ ని ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రానికి తరలించారు ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో 70.5శాతం పోలింగ్ నమోదు







**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 27 :** ఉభయగోదావరిజిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక గురువారం జగ్గంపేటలో ప్రశాంతంగా జరిగింది. జగ్గంపేట మండలంలో మొత్తం 1899మంది ఓటర్లు ఉండగా 1339మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 70.5శాతం పోలింగ్ నమోదైనట్లు జగ్గంపేట తహసీల్దార్ జేవీఆర్ రమేష్ తెలిపారు. జగ్గంపేటలోని మండల పరిషత్ కార్యాలయం, పంచాయతీ కార్యాలయం, సచివాలయం 2లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్, ఎస్ఐ టి.రఘునాథరావు తమ సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఎక్కడికక్కడ పోలింగ్ సరళిని జగ్గంపేట తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో చంద్రశేఖర్ దగ్గరుండి పర్యవేక్షించారు. జగ్గంపేట సచివాలయం 2 వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద ఒకటే టెంట్ వేయడంతో ఓటర్లు ఎండలో నిలబడి ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసి వెంటనే ఎంపీడీవో, తహసీల్దార్ అక్కడికి చేరుకుని మరో టెంట్ ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, కాంగ్రెస్ జగ్గంపేట ఇన్చార్జి మరోతి శివగణేష్, వైసీపీ నాయకుడు ఒమ్మి రఘురాం తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు





### -63.16శాతం పోలింగ్ నమోదు
### -పోలింగ్ కేంద్రాలు ఎమ్మార్వో సందర్శన
### -అన్ని కేంద్రాలలో పోలీస్ బందోబస్త్

**కాజులూరు,పెన్‌పవర్,ఫిబ్రవరి27ః**కాజులూరు మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ఉమ్మడి తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.మండల పరిధిలో 2,351 ఓట్లకు గాను,నాలుగు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు స్థానిక తహశీల్దార్ జి.రవీంద్రనాధ్ ఠాగూరు తెలిపారు.ఓటర్ల సౌకర్యార్ధం 173,174 పోలింగ్ కేంద్రాలను మండల పరిషత్ స్కూల్ లోను,175 మహిళా శక్తి సంఘం,176 ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేశారు.అయితే అన్ని పోలింగ్ కేంద్రాలవద్ద గొల్లపాలెం ఎస్ఐ ఎం.మోహన్ కుమార్ ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్త్ నిర్వహించారు.ఉదయం 11గంటల సమయంలో పోలింగ్ ప్రారంభమైన తర్వాత కొన్ని బూత్‌లలో మందకొడిగా జరిగింది.ఇది గమనించిన నేతలు ఓటింగ్ శాతం పెంచేందుకు గ్రామ గ్రామానికి ఆటోలు పంపించి ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించారు.దీంతో ఒక్కసారిగా 12 -2గంటల మధ్య పోలింగ్ కేంద్రాలకు ఓటర్ల తాకిడి నెలకొంది.అయితే కానొక దశలో రెండు బూత్‌లవద్ద జనం గుమికూడి ఉండటాన్ని తహశీల్దార్ ఠాగూరు పరిశీలించారు. స్కూల్ గేటు బయటే ఉండి , పోలింగ్ కేంద్రాలవద్ద కేవలం ఓటువేసినవారు మాత్రమే ఉండాలి,మిగిలినవారంతా ఆ ప్రాంగణాన్ని ఖాళీ చేయించండని పోలీసులకు ఆదేశించడంతో పోలీసులు కొంత మేర కంట్రోల్ చేశారు.అనంతరం పోలింగ్ సరళి, ఎన్నికల ఏర్పాట్లను తహశీల్దార్,ఠాగూర్,ఆర్.ఐ పి.వేగేశ్వరరావు,కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ డి.ఎస్.చైతన్య కృష్ణ,రాష్ట్ర కార్మికశాఖ మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం సందర్శించి పర్యవేక్షించారు. పోలింగ్ సమయం ముగిసే సరికి 1485 మంది పట్ట భద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకోవడం జరిగిందని తహశీల్దార్ మీడియాకు తెలిపారు. వీటిలో 954 మంది పురుషులు,531 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.మండలంలో 63.16శాతం పోలింగ్ నమోదైందన్నారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులు ప్రశాంతంగా ఎన్నికలు జరిపారు.



# ఘనంగా సప్తాహ మహోత్సవాలు ముగింపు.





**కె గంగవరం పెన్ పవర్ ఫిబ్రవరి 27:** కె గంగవరం మండలం పాతకోట గ్రామంలో శ్రీ లోపముద్రా సమేత అగస్త్యేశ్వర స్వామి ఆలయం వద్ద ఫిబ్రవరి20వ తేదీ నుండి ఫిబ్రవరి 26తేదీ వరకు 5వ వార్షికోత్సవ అఖండ రామనామ సప్తాహ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.బుధవారం మహాశివరాత్రి మరియు 5వ వార్షికోత్సవ అఖండ రామ నామ సప్తాహ మహెూత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.5వ వార్షికోత్సవ అఖండ రామ నామ సప్తాహ మహెూత్సవాలు ఆఖరి రోజు గాలి వెంకటేశ్వర్లు,మకర జ్యోతి దంపతులు పీటలమీద కూర్చుని స్వామివారి పవళింపు సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు.స్వామి వారి మండపం ఉయ్యాల పచ్చిపూలతో అలంకరించారు.వచ్చిన భక్తులకు స్త్రీలకు బుట్టలు, పురుషులకు తువాలు పంపిణీ చేశారు.అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుంటున్నారు.గురువారం ఉదయం 5వ వార్షికోత్సవ అఖండ రామ నామ మహెూత్సవాలు ముగిసిన సందర్భంగా స్వామివారి శాంతి కల్యాణం నిర్వహించారు.గాలి వెంకటేశ్వర్లు, మకర జ్యోతి దంపతులచే స్వామివారి శాంతి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.అనంతరం తాడి సత్తిరాజు ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్యే మద్దిపాటి





**గోపాలపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 27 .**ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ పోలింగ్ కేంద్రాలను గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సందర్శించారు. కూటమి ప్రభుత్వ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి ఎమ్మెల్యే మద్దిపాటి బిజెపి, జనసేన నాయకులతో కలిసి గతంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం కూటమి అభ్యర్థి విజయాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో రాజశేఖర నామినేషన్ వేసినది మొదలు మద్దిపాటి నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. కాగా గురువారం జరుగుతున్న ఎన్నికలను పురస్కరించుకుని నల్లజర్ల, గోపాలపురం మండలాల్లో ఎన్నికల కేంద్రానికి దగ్గరలో ఏర్పాటు చేసిన కూటమి అభ్యర్థి శిబిరాన్ని సందర్శించారు. ఓటర్ల సరళని అక్కడ నాయకులని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా జరిగే విధంగా చూడాలని కోరారు. ఆయన వెంట మాజీ మంత్రి జవహర్, టిడిపి, జనసేన, బిజెపి లకు చెందిన నాయకులు ఉన్నారు.

# గండేపల్లిలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు





**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, ఫిబ్రవరి 27:** ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గండేపల్లిలో ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని 1330 ఓట్లు ఉండగా 1017 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 76 శాతం పోలింగ్ నమోదయినట్లు తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు నిర్వహించిన ఈ ఎన్నికల్లో కాకినాడ జిల్లా అడిసనల్ ఎస్పీ ఏం జె వి భాస్కర రావు 3 పోలింగ్ బూత్ లను పరిశీలించి సిఐ వై ఆర్ కే శ్రీనివాస్, ఎస్సై శివ నాగబాబును వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా యూటీఎఫ్ జిల్లా నాయకత్వం బూత్ లు వద్దకు వచ్చి యూటీఎఫ్ నాయకులను కలిసి ఎన్నికలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. టిడిపి కాకినాడ జిల్లా ఉపాధ్యక్షుడు కోర్పు సాయి తేజ్, మండల యూత్ అధ్యక్షులు జాస్తి వసంత్ దంపతులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గండేపల్లి ఎస్సై శివనాగబాబు ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలింగ్ బూత్ లను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ లు సందర్శించారు.ఎమ్మెల్సీ ఓట్లు వేసేందుకు వచ్చిన ఓటర్లకు మాత్రం తిప్పలు తప్పలేదు. ఎండాకాలం ల్ల ఓటు వేసేందుకు క్యూలో నిలబడ్డ వారికీ టెంట్లు వేయకపోవడం, త్రాగునీరు సప్లై చేయకపోవడం వల్ల ఇబ్బందులకు గురయ్యామని పలువురు ఓటర్లు తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్






- 78.52 శాతం పోలింగ్ నమోదు
- తహసీల్దార్ శ్రీనివాసరావు

**గంగవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 27:** ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ పోలింగ్ ప్రక్రియ మండలంలో ప్రశాంతంగా జరిగిందని తహసిల్దార్ సిహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. మండల పరిధిలో మొత్తం పట్టభద్రులు 326 మందికి గాను 256 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. ఇందులో 154 మంది పురుషులు, 102 మంది స్త్రీలు ఓటు హక్కు వినియోగించుకున్నారని ఆయన అన్నారు. పోలింగ్ నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అలాగే పోలింగ్ సరళని రంపచోడవరం శాసనసభ్యురాలు శిరీష దేవి నియోజకవర్గం పరిశీలకులు రత్నాకర్ సమీక్షించారు. స్థానిక కూటమి నాయకులకు ఓటింగ్ శాతం పెంచే విధంగా పలు సూచనలు చేశారు.

# ఘనంగా కోటి దీపారాధన మహోత్సవం,





**కోటిదీప దర్శనం కోటి పలితాలు,**

**కె గంగవరం పెన్ పవర్ ఫిబ్రవరి 27:**కె మండలం కోటిపల్లి శ్రీ ఛాయా సోమేశ్వర స్వామి ఆలయం వద్ద బుధవారం మహాశివరాత్రి సందర్బంగా స్వామివారి ఆలయం మండపంపై సాయంత్రం 8 గంటల నుండి కోటి దీపారాధన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కోటి దీపరాదన మహోత్సవానికి, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్, రామచంద్రాపురం ఆర్డీవో దేవరకొండ అఖిల, రామచంద్రపురం డి.ఎస్.పి రఘువీర్ హాజరై కోటి దీపారాధన మహోత్సవం లో పాల్గొన్నారు. మంత్రి వాసంశెట్టి సుభాష్,తండ్రి సత్యం, ఆర్డీవో దేవరకొండ అఖిల దంపతులు,డి.ఎస్.పి రఘువీర్ దంపతులు పప్పుల శ్రీనిబాబు,ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మంత్రి సుభాష్ మొదటి దీపం వెలిగించారు.అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కోటి దీపాలను వెలిగించారు అదేవిధంగా భక్తులు కోటి దీపాల దర్శించుకుంటే కోటి ఫలితాలు లభిస్తాయని భక్తుల నమ్మకం అందుకే చుట్టుపక్కల గ్రామాలనుంచి ఈ కోటి దీపాలను దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కోటి దీపాలను దర్శించుకుంటూరు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక అధికారి చక్రధర్ రావు,ఇన్స్పెక్టర్ బాలాజీ రాంప్రసాద్, రామచంద్రపురం జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్,ఆలయ ఈవో భీమశంకరం,సి.ఐ వెంకటనారాయణ,ఎస్సై జానీ భాష,సర్పంచ్ పెమ్మాడి బేబీ సత్తిబాబు, సుభాష్ సేవా సమితి సభ్యులు, కూటమి నాయకులు,దేవదాయ సిబ్బంది గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుల మ్యూజియంనిర్మాణపనులను వేగవంతం చేయండి





**ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎం. ఎం .నాయక్**

**చింతపల్లి పెన్ పవర్ ఫిబ్రవరి 27:** చింతపల్లిమండలంలోని తాజంగిలో నిర్మాణం జరుగుతున్న స్వాతంత్ర సమరయోధుల మ్యూజియం నిర్మాణం పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎం. ఎం. నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన చింతపల్లి మండలం లంబసింగి, తాజంగిలో పర్యటించారు. స్వాతంత్ర సమరయోధుల మ్యూజియం నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. మ్యూజియం నిర్మాణాల్లో జాప్యం కారణంగా పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ ను ప్రభుత్వం తొలగించిందన్నారు. మళ్లీ టెండర్లను పిలిచి పనులు చేయాలని ఆదేశించిందన్నారు. ప్రస్తుతం ఏపీలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున టెండర్ల ప్రక్రియకు అవరోధం కలిగిందన్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులను ప్రారంభించాలన్నారు. ఈ పనులన్నీ ఈ ఏడాది అక్టోబర్ లేదా నవంబర్ నెల ఆఖరి నాటికి పూర్తి కావాలని జెసి, ఇన్చార్జ్ ఐటీడీఏ పీవో అభిషేక్ గౌడను ఆదేశించారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. ఇప్పటివరకు చేపట్టిన నిర్మాణాలు చేపట్టాల్సిన పనులను గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారి ఈఎ.ఎన్ .సి.శ్రీనివాస్ వివరించారు. ఈ ఈ డేవిడ్ రాజ్, డి ఈ లు రఘు, వంశీకృష్ణ, ఏఈఈ యాద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు..





- జిల్లాలో 93.74 శాతం పోలింగ్ నమోదు
- జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 27 :** జిల్లావ్యాప్తంగా జరిగిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలో 93.74 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. అన్ని కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని, జిల్లా, పోలీస్ యంత్రాంగం చేసిన కట్టుదిట్టమైన ఏర్పాట్లతో ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని పోలింగ్ అనంతరం గురువారం కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 2,333 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా, అందులో 1,574 మంది పురుషులు, 759 మహిళా ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. ఉదయం 10.00 గం.ల నాటికి 15.39 పోలింగ్ నమోదు కాగా, మధ్యాహ్నం 12.00గం.లకు 60.65 శాతం, 2.00గం.లకు 85.60, సాయంత్రం 4.00గం.ల సమయానికి 1474 మంది పురుషులు, 713 మంది మహిళలు వెరసి 2,187 మంది ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు చెప్పారు. దీంతో జిల్లాలో 93.74 శాతం పోలింగ్ నమోదయినట్లు కలెక్టర్ వివరించారు. ఎన్నికల ప్రక్రియలో ప్రిసీడింగ్ , అసిస్టెంట్ ప్రిసీడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, సెక్టోరియల్ అధికారులు, ఇతర ఎన్నికల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించారని, వారందరికీ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. 15 పోలింగ్ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులు వచ్చిన



వెంటనే విశాఖపట్నం కలెక్టరేట్ కార్యాలయంలోని సబ్ కలెక్టర్ కార్యాలయానికి పంపడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.

## అంగరంగ వైభవంగా స్వామివారి

# కల్యాణం మహోత్సవం



**టీ నర్సాపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 27 :**శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దివ్య క్షేత్ర ప్రాంగణంలో శివరాత్రి మహోత్సవంలో భాగంగా మూడో రోజు స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా బుధవారం రాత్రి నిర్వహించారు. స్వామి వారికి, అమ్మవారికి పట్టు వస్త్రాలు మండల మెజిస్ట్రేట్ తోట సత్య సాయిబాబ,సరస్వతి దంపతులు, ఎస్ ఐ ఎం.జయబాబు,జ్యోతి దంపతులు అందజేశారు. వీరికి స్థానిక సర్పంచ్ మోదుగ సునంద ఆలయ కమిటీ చైర్మన్ కమ్మిల రమేష్ రాజు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారి కల్యాణం సందేపుడి పినాక పాణి దంపతులచే నిర్వహించారు. సుమారు కళ్యాణానికి 6000 మంది హాజరైనట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పసుమర్తి రాము, పర్వతనేని మురళి లు మాట్లాడుతూ దాతల సహకారంతో గత 28 సంవత్సరాలుగా శివరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఈ సంవత్సరం 29వ సంవత్సర కళ్యాణ మహోత్సవాన్ని ఐదు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు. మూడో రోజు స్వామివారి కళ్యాణం, నాలుగు రోజు స్వామివారి ఊరేగింపు కార్యక్రమం, ఆఖరి రోజు అఖండ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన మండల అధ్యక్షులు అడపా నాగరాజు, కాసనేని వెంకట్రావు, మండం ఆదిత్య, తోట లక్ష్మీనారాయణ తోపాటు అధిక సంఖ్యలో శివ భక్తులు పాల్గొన్నారు.

# త్రిశూలాం,డమరుకంతో రధోత్సవం.

అంగరంగ వైభోగం గా స్వామివారి రధోత్సవం.



**టి.నరసాపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 27:**మహాశివరాత్రి సందర్భంగా టీ నర్సాపురంలోని శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో శివ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.కళ్యాణం అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలను గురువారం ఉదయం గ్రామంలో రథోత్సవం నిర్వహించారు .

రథోత్సవంలో ఆలయ కమిటి ఛైర్మెన్ కమ్మిల రమేష్ రాజు తండ్రి శివభక్తులు కమ్మిల వెంకటరాజు జ్ఞాపకార్థం వారి కుమార్తె సాగిరాజు రమాదేవి,వెంకటపతిరాజులు సుమారు 30వేల రూపాయలతో బహుకరించిన త్రిశూలం,డమరుకం భక్తులకు ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచాయి.రథోత్సవానికి ఊరేగింపులో విచిత్ర వేషాలు, తీన్మార్ డబ్బులు, కోలాటాలతో రథం గ్రామంలోని పురవీధులలో రథోత్సవం నిర్వహించారు ఈ ఊరేగింపులో అధిక సంఖ్యలో మహిళా భక్తులు, యువకులు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా షాపులు మూసివేసి రథోత్సవములో పాల్గొన్నారు. అనంతరం శుక్రవారం ఉదయం 11 గంటలకు ఉంది అఖండ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ అన్నదాన కమిటీ చైర్మన్ పసుమర్తి రాము తెలిపారు.

# రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు

**కాజులూరు,పెన్‌పవర్,ఫిబ్రవరి27**ఃమండల పరిధిలోని కాజులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నయని,దానిలో భాగంగా పరీక్షలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తిచేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎస్ శ్రీనివాస్ గురువారం మీడియాకు తెలిపారు.మార్చి 1వ తేదీ శనివారం నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కాగా, 3వ తేదీనుంచి ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ప్రరంభం కానున్నాయన్నారు.15 వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నట్లు ఆయన వివరించారు.ఈ ఏడాది తమ కళాశాల విద్యార్థులతోపాటు గొల్లపాలెం కాకతీయ కళాశాల,పీఎస్ఎన్ మూర్తి,కోలంక డీఆర్ కళాశాల విద్యార్థులు ఇక్కడే పరీక్షలు రాయనున్నారని పేర్కొన్నారు.ఇంటర్ మొటి సంవత్సరం విద్యార్థులు 298, రెండో సంవత్సరం విద్యార్థులు 303 మంది విద్యార్థులు పరీక్ష రాసేందుకు హాజరు కానున్నారు.దీనిలో మొదటి సంవత్సరం పరీక్ష రాసేందుకు కాజులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి 90 మంది, ఇతర కాళాశాలల నుండి 208 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు.ద

## ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్



**పెద్దాపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 27 :** ఉమ్మడి తూర్పు- పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినట్లు పెద్దాపురం తహసీల్దార్ సిహెచ్. వెంకటలక్ష్మి పేర్కొన్నారు. పెద్దాపురం మండలానికి సంబంధించి ఆరు పోలింగ్ కేంద్రాలలో ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమై సాయంత్రం 4 గంటల వరకు ఎక్కడా ఎటువంటి సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ ముగిసిందని తెలిపారు. వివిధ పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఓటింగ్ సరళిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతీ రెండు గంటలకు ఓటింగ్ శాతం విడుదల చేయడం జరిగిందన్నారు. పెద్దాపురం మండల వ్యాప్తంగా, 3,802 మంది ఓటర్లకు గాను 2,596 మంది తమ హక్కు వినియోగించుకోగా 68.28 శాతం పోలింగ్ నమోదైందని తహసీల్దార్ తెలిపారు. అలాగే పోలింగ్ ప్రక్రియను ట్రైనీ కలెక్టర్ హెచ్.ఎస్.భావన, ఆర్డీవో కె. శ్రీరమణి పరిశీలించారు.

# పుణ్యస్నానాలకు పోటెత్తిన భక్తజనం





- డ్రోన్లతో పోలీసు నిఘా
- అన్నదానం చేసిన అయ్యన్న సతీమణి పద్మావతి

**నర్సీపట్నం, పెన్ పవర్ (ఫిబ్రవరి 27) :** శివరాత్రి జాగరణ తరువాత భక్తులు పుణ్యస్నానాలు ఆచరించడం కోసం నర్సీపట్నం మున్సిపాలిటీ శివారు ఉత్తరవాహిని నది తీరానికి గురువారం ఉదయం భక్తజనం పోటెత్తారు. వేలాదిగా పుణ్యస్నానాలకు తరలిరావడంతో నది తీరం కిక్కిరిసిపోయింది. నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసి స్వయంగా దగ్గరుండి పరిస్థితిని సమీక్షించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులు పట్టిష్టమైన చర్యలు తీసుకోవడంతో భారీగా రద్దీ ఉన్నప్పటికీ భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగలేదు. ఉత్తరవాహిని నదిలో స్నానాల ఘాట్ల వద్ద కూడా నిరంతరం పోలీసులు, మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా పనిచేశారు. మైకుల ద్వారా ఎప్పటికప్పుడు హెచ్చరికలు చేశారు. ఒకవైపు నది స్నానం, మరోవైపు జల్లు స్నానాలతో ఉత్తరవాహిని స్నాన ఘట్టాలు కిక్కిరిసిపోయాయి. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు స్పీకర్ అయ్యన్న అల్పాహారం, అన్నదానం ఏర్పాటు చేశారు. నర్సీపట్నం మున్సిపాలిటీ 26వ వార్డు కౌన్సిలర్, అయ్యన్న సతీమణి పద్మావతి స్వయంగా దగ్గరుండి భక్తులకు అల్పాహారం, భోజనాలు అందేలా చూశారు. ట్రైనీ డీఎస్పీ చైతన్య, నర్సీపట్నం టౌన్ ఎస్సై ఉమామహేశ్వరరావు ఎప్పటికప్పుడు ట్రాఫిక్ నియంత్రణ పై వాహనాల రాకపోకలను నియంత్రించారు. ఊహించని విధంగా వేలాది మంది భక్తులు ఉత్తరవాహినికి తరలిరావడంతో స్వయంగా డిఎస్పి శ్రీనివాసరావు రంగంలోకి దిగారు. తెల్లవారుజాము నుంచే ఉత్తరవాహిని నదీ తీరం వద్దే ఉండిపోయారు. స్పీకర్ అయ్యన్న ఆదేశాలతో మున్సిపల్ కమిషనర్ సురేంద్ర గత రెండు రోజులుగా ఉత్తరవాహిని నది తీరం వద్ద పారిశుధ్య కార్యక్రమాలను దగ్గరుండి పర్యవేక్షించారు. వ్యర్థాలను ఎప్పటికప్పుడు సేకరించి నదితీరాన్ని పరిశుభ్రంగా ఉంచారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ సరళిని పరిశీలించిన ఎంపీడీవో...!



**కొయ్యూరు పెన్ పవర్ ఫిబ్రవరి 27:** కొయ్యూరు లో జరుగుతున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయఎమ్మెల్సీ పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న ఎంపీడీవో ఎస్ కే వి ప్రసాద్. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రసాద్ ఎన్నికల సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. అనంతరం రావణ పల్లి, రత్నంపేట డబల్యు పిసి షెడ్లను పరిశీలించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ పంచాయితీ కార్యదర్శులకు వీటి యొక్క వివరాలను తొందరగా తెలియపరచాలని ఎంపీడీవో ప్రసాద్ ఆదేశించారు.

## ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఏపీ టీడీసీ డైరెక్టర్ కిల్లు.వెంకట రమేష్ నాయుడు





**పాడేరు,పెన్ పవర్ పిబ్రవరి 27.**అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గం ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పాడేరు నియోజకవర్గంలో పాడేరు,జి మాడుగుల,చింతపల్లి, మండలాలలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటర్ల సరళి నీ పర్యవేక్షించారు. వివిధ ఉపాధ్యాయ సంఘాల మిత్రులతో కలిసి పాకలపాటి రఘువర్మ గారిని మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులకు తెలిపారు.పోలింగ్ కేంద్రాలలో కూటమి కార్యకర్తలను ఏజెంట్ల గా నియమించి పోలింగ్ కేంద్రంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఉండాలని మండల తెదేపా నాయకులకు తెలిపారు.ప్రతి ఒక్క ఓటు వృధా కాకుండా చూడాలని ఆయన మండల నాయకులు తెలిపారు. మొదటగా పాడేరు పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అనంతరం జి.మాడుగుల పోలింగ్ కేంద్రాన్ని చూసుకొని చింతపల్లి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమల చిట్టిబాబు,సర్పంచ్ కొండపల్లి సింహాచలం,ఎంపిటిసి అప్పలరాజు,మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 27:**ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గూడెం కొత్తవీధి మండలంలో ప్రశాంతంగా జరిగాయి.జీకే వీధి పోలింగ్ స్టేషన్ నెంబర్ 88 లో 123 మంది ఓటర్లలో 104 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 54,స్త్రీలు 50 మంది తమ ఓటును వినియోగించుకున్నారు.తహసీల్దార్ టీ. రామకృష్ణ పోలింగ్ కేంద్రం వద్ద ఉండి పోలింగ్ సరళిని పరిశీలించారు.సెక్టర్ ఆఫీసర్ బాబు, గూడెం కొత్తవీధి ఎస్సై అప్పలసూరి,రెవెన్యూ, పోలీసు సిబ్బంది పోలింగ్ కేంద్ర వద్ద ఉండి ఎటువంటి ఇబ్బంది లేకుండా పోలింగ్ సక్రమంగా జరిగేలా చేశారు.

## ఘనంగా శ్రీకృష్ణ మందిర వార్షికోత్సవం





**పశ్చిమం కంచరపాలెం: పెన్ పవర్ ఫిబ్రవరి 27:**స్థానిక కంచరపాలెం పరిధి గొల్లకంచరపాలెం విఘ్నేశ్వర మహలక్ష్మి సహిత శ్రీకృష్ణ మందిరం 10వ వార్షికోత్సవ వేడుకలు ఆలయ అధ్యక్షుడు పల్లా ఎర్నికుమార్ యాదవ్, కార్యదర్శి కొయ్య జగదీష్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఉదయం జలాభిషేకం 108 కళశాలతో క్షీర పంచామృతాభిషేకం, నూతన వస్త్రాలంకణ, గరికపూసలు, మారేడు దళాలతో సామర్చాన. అన్నాభిషేకాలు, ప్రత్యేక ఆలంకరణతో ప్రత్యేక పూజలు చేశారు. పార్టీలకు అతీతంగా పలువురు రాజకీయ నాయకులు కార్పొరేటర్ శరగడం రాజశేఖర్, వైఎస్సార్ సీపీ నాయకులు కర్రి రామారెడ్డి, కాయిత పైడి రత్నాకర్, సర్వసిద్ధి సాయిలత, శ్రీకృష్ణ యాదవ్ సంక్షేమ సంక్షేమ సభ్యులు, కృష్ణ భవవానుని దర్శించుకుని పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం గొల్లకంచరపాలెం గ్రామాధ్యక్షుడు పల్లా సత్యనారాయణ చేతుల మీదుగా భారీ అన్న సమారాధన ప్రారంభించారు. సుమారు 3వేల మందికి భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలను తిరువీధి ఊరేగింపు నిర్వహించారు. పాలక– కార్యవర్గ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు పనులు పర్యవేక్షించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు సర్వసిద్ధి ఉమ, కొయ్య శ్రీను, నైదాన సురేష్, నమ్మి జ్యోతేష్, నమ్మి నాగ సురేష్, నమ్మి శశికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రఘువర్మకు మద్దతు తెలిపిన మండల కూటమి నాయకులు....



**నాతవరం పెన్ పవర్ ( ఫిబ్రవరి 27):** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమీ ప్రభుత్వం తరపున పోటీ చేస్తున్న పాకలపాటి రఘువర్మకు మద్దతుగా నాతవరం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద శిబిరం ఏర్పాటు చేసి కూటమి అభ్యర్థికి ఓటు వేసి మద్దతు తెలియజేయాలని కూటమి నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ,తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ,నర్సీపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ రాజానా వీర సూర్య చంద్ర,మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు,సింగంపల్లి సన్యాసిదేముడు,నేతల విజయ్ కుమార్, ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంద్రు మరిడియ్య,మాజీ ఎంపీటీసీ అపిరెడ్డి మాణిక్యం,మాజీ %ూాజు% అధ్యక్షులు శెట్టి సత్యనారాయణ,యర్రా కాశీ,పార్లమెంటు రైతు ఉపాధ్యక్షుడు ఇటంశెట్టి సీతారాం,మండల బి.సి సెల్ అధ్యక్షుడు పారుపల్లి వెంకటరమణ,మండల తెలుగు యువత అధ్యక్షులు శెట్టి లోవ,మండల ఐ.టిడిపి ఇన్ ఛార్జ్ శెట్టి గోపి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బంగారు సూరిబాబు,మాజీ ఎంపీటీసీలు వీసం చిట్టిబాబు, కాశపు నూకరాజు,నీటి సంఘం అధ్యక్షుడు అప్పన దివాణం,శెట్టి నాయుడు చింతకాయల శ్రీను అప్పన సత్యనారాయణ,సామర్ల రామారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు శెట్టి నానాజీ,గ్రామ యూత్ అధ్యక్షులు పినిరెడ్డి శ్రీను,గొల్లు లోవరాజు, ఇటంశెట్టి అప్పలనాయుడు,శెట్టి నానాజీ,ఈరుడి గంగరాజు కార్యకర్తలు,ఉపాధ్యాయలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించాలి

ఐసిడిఎస్ సిడిపిఓ ఏ. లక్ష్మీదేవి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 27:** అంగన్వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించాలని గూడెం కొత్త వీధి మండల ఐసిడిఎస్ సిడిపిఓ ఏ లక్ష్మీదేవి సూచించారు. గురువారం దుప్పుల వాడ, దారకొండ,గుమ్మరేవుల సెక్టర్ సమావేశానికి ఆమె పాల్గొన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంకాలం నాలుగు గంటల వరకు అంగన్వాడీ కేంద్రంలో ఉండాలని, పిల్లల బరువులు, ఎత్తులు కరెక్టుగా తూచి,కోలచి రిజిస్టర్ లో నమోదు చేయాలని, ప్రీ స్కూల్ కు పిల్లలు అందరూ అంగన్వాడీ కేంద్రానికి హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పిల్లలందరికీ ప్రీస్కూల్ విద్యను అందించాలని, మెనూ కచ్చితంగా పాటించాలని సూచించారు. తక్కువ బరువు ఉన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గర్భవతులు డెలివరీ సిద్ధంగా ఉన్న వారిని బర్త్ వెయిటింగ్ హాల్స్ కి తరలించారని సూచించారు. లబ్ధిదారులందరికీ టి హెచ్ ఆర్ సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దుప్పుల వాడ, ధారకొండ, గుమ్మిరేవుల సెక్టర్ సమావేశానికి సూపర్వైజర్లు వలసమ్మ, మోహిని, కృష్ణకుమారి, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మన్యంగాయకుడు దుడ్డు సత్యనారాయణ ను ఘనంగా సన్మానించిన దేరాల గ్రామస్తులు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 27:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దేరాల గ్రామంలో మన్యం గాయకుడు దుడ్డు సత్యనారాయణ ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మన్యం గాయకుడు దుడ్డు సత్యనారాయణ గురువారం గూడెం కొత్త వీధి, దేరాల గ్రామాలలో పర్యటించారు. ఆయనకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. గత ఐదేళ్లుగా నిస్వార్థంతో చేస్తున్న సేవకు, తన పాటలతో చట్టాలపై గిరిజనులకు అవగాహన కల్పించడం, ఢిల్లీ యూనివర్సిటీ డాక్టరేట్ ఇచ్చిన సందర్భంగా పేసా ఉపాధ్యక్షుడు లకే రామచంద్రుడు, జనసేన పార్టీ జీకే వీధి మండల ఉపాధ్యక్షుడు బత్తుల సిద్ధార్థ మార్క్, వైసీపీ సీనియర్ నాయకులు వంతల అరుణ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు లకే రాము, సేల్స్ మెన్ కొర్ర నారాయణ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన చట్టాలపై తన పాటలతో మాటలతో గిరిజనులకు అవగాహన కల్పిస్తున్న దుద్దు సత్యనారాయణకు ఢిల్లీ యూనివర్సిటీ డాక్టరేట్ ఇవ్వడం శుభపరిణామం అని, ఈరోజు ఆయనను సన్మానించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మన్యం గాయకుడు దుడ్డు సత్యనారాయణ తో గెమ్మెలి సత్యారావు, మర్రి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగింపు

**ఓటు హక్కు వినియోగించుకున్న 160 మంది ఓటర్లు**

**చింతపల్లి పెన్ పవర్ ఫిబ్రవరి 27 :** చింతపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో జరిగిన
ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. స్థానిక అదనపు ఏ ఎస్పి నవ జ్యోతి మిశ్రా, తహశీల్దార్ బి రవికుమార్ ల పర్యవేక్షణలో స్థానిక సీఐ వినోద్ బాబు, ఎస్ఐ వెంకటేశ్వరరావు ల ఆధ్వర్యంలో సిఆర్పిఎఫ్, సివిల్ పోలీసుల పకడ్బందీ పహారాలో పోలింగ్ నిర్వహించారు. ఓటర్లు వరుస క్రమంలో నిలబడి ఓటు వేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడంతో ఎన్నికలు ప్రశాంతంగా జరిగింది. పోలింగ్ కేంద్రానికి సుమారు 100 గజాల వరకు బయట వ్యక్తులు ప్రవేశించకుండా 144 సెక్షన్ అమలుచేశారు. ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వెళ్లేటప్పుడు మొబైల్స్ తీసుకువెళ్లరాదని సూచించడంతో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కౌంటర్ ల వద్ద మొబైల్స్ వదిలి ఓటు వేయడానికి వెళ్లాలని సూచించగా ఓటర్లు సహకరించారు. దీంతో ఎన్నిక సజావుగా సాగింది. మొత్తం 186 ఓట్లకు గాను ఎన్నికల సమయం ముగిసేసరికి 160 మంది పట్టభద్రుల ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ బాక్స్ లు భారీ భద్రత నడుమ పాడేరు తరలించారు. ఎన్నికలు సజావుగా ముగియడంతో పార్టీల నాయకులే గాక అధికారులు సైతం ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మూడు హత్యలకు కేటీఆర్ కు లింకేంటీ



**హైదరాబాద్, ఫిబ్రవరి 27, పెన్ పవర్:** తెలంగాణలో మూడు అనుమానాస్పద మరణాలు చోటు చేసుకున్నాయని రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన ఇష్టాగోష్టిలో చెప్పారు. ఒకరు మేడిగడ్డపై కేసులు వేసిన రాజలింగమూర్తి, రెండు సినీ నిర్మాత కేదార్, మూడు వీరిద్దరి కేసులను వాదిస్తున్న సంజీవరెడ్డి అనే లాయర్ అని చెప్పారు. సినీ నిర్మాత కేదార్ కేటీఆర్ బిజినెస్ పార్టనర్ అన్నారు. ఈ మరణాలపై కేటీఆర్ ఎందుకు విచారణకు ఆదేశించడం లేదని ప్రశ్నించారు. కేదార్ అనే సినీ నిర్మాత విజయ్ దేవరకొండ సోదరుడు ఆనంద్ దేవరకొండతో గం గం గణేశా అనే సినిమా తీశారు. విజయ్ దేవరకొండతో ఓ సినిమా ప్లాన్ చేసుకుంటున్నారు. అయితే ఓ సినీ పైనాన్షియర్ ఇంట్లో పెళ్లి వేడుకల కోసం దుబాయ్ వెళ్లిన ఆయన అక్కడ చనిపోయారు. ఏం జరిగిందన్నదానిపై స్పష్టత లేదు.అయితే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం దుబాయ్ తో కేదార్ తో పాటు బీఆర్ఎస్ కు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే ఉన్నారని అక్కడ ఎందుకు ఉన్నారని ప్రశ్నిస్తున్నారు. డ్రగ్స్ కేసులు త్వరలో విచారణకు వస్తున్న సమయంలో ఇలాంటి మరణాలు అనుమానాస్పదమేనని స్పష్టం చేశారు. తన వ్యాపార భాగస్వామి మరణంపై కేటీఆర్ ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. వీటిపై విచారణకు కేటీఆర్ ఎందుకు డిమాండ్ చేయరని ప్రశ్నించారు. ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తే తాము విచారణ చేయిస్తామన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఆలస్యం చేస్తోంది కేంద్రమేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విదేశాల్లో ఉన్న వారిని తీసుకు రావాల్సింది ఎవరని రేవంత్ ప్రశ్నించారు. బండి సంజయ్, కిషన్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావును తీసుకు వస్తే నలభై ఎనిమిది గంటల్లో కేసీఆర్ , కేటీఆర్, హరీష్ రావులను అరెస్టు చేస్తామన్నారు. కాళేశ్వరంపై నిపుణుల కమిటీ విచారణ జరుపుతోందని వారి విచారణ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఉపఎన్నికలు వస్తాయని కేసీఆర్, కేటీఆర్ అంటున్న విషయాన్ని మీడియా ప్రతినిధులు ప్రస్తావించారు. అయితే ఎలా వస్తాయని రేవంత్ ప్రశ్నించారు. పదేళ్ల పాటు ఎంతో మంది ఎమ్మెల్యేలను ఫిరాయించినా రాని ఉపఎన్నికలు ఇప్పుడు ఎందుకు వస్తాయని ప్రశ్నించారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ లేనే లేదని స్పష్టం చేశారు.ఈ ముగ్గురు మృతిచెందడంపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే.. ప్రభుత్వం తప్పకుండా విచారిస్తోందని అన్నారు. గతంలో కేటీఆర్ కు వ్యాపార భాగస్వామిగా ఉన్న కేదార్ కు డ్రగ్స్ టెస్ట్ చేయగా పాజిటివ్ వచ్చింది. అయితే కేదారి అధిక మోతాదులో డ్రగ్స్ సేవించడంతోనే మృతి చెందినట్లు వార్తలు కూడా వస్తున్నాయి.

అయితే కేదార్ మృతిచెందినప్పుడు పక్కనే ఓ తెలంగాణ మాజీ ఎమ్మెల్యే కూడా ఉన్నట్లు సమాచారం. ఆ ఎమ్మెల్యే ఎవరో చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు. దుబాయిలో కేదార్ మరణ వెనుక ఓ పెద్ద మిస్టరీనే ఉందని ఆయన వ్యాఖ్యానించారు. రీసెంట్ గా హైదరాబాద్ లో ఓ రాజకీయ ప్రముఖుడు ఇచ్చిన డ్రగ్స్ పార్టీ రాడిసన్ హోటల్ లో జరిగిందని? అందులో కేదార్ కూడా ఉన్నారని సీఎం చెప్పారుప్రధాన కేసుల్లో ఉన్న వారు ఇలా వరుసగా మృతిచెందడం వెనుక ఉన్న అసలు మిస్టరీ ఏమిటి..? దీనిపై బీఆర్ఎస్ నేతలు ఎందుకు మాట్లాడడం లేదు. వీటిపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే వెంటనే విచారణ జరిపిస్తాం' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాలతో పాటు, టాలీవుడ్‌లోనూ పెను ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. కేటీఆర్ డ్రగ్స్ తీసుకుంటారని గతంలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇప్పుడు కేదార్ మృతిచెందడం, అది కూడా దుబాయిలో.. ఈ మరణాల వెనుక అసలు కారణాలేంటో పెద్ద చర్చే జరుగుతోంది. ఎన్నికల్లో పోటీ చేయని పార్టీ రాజకీయాల కోసం మాట్లాడుతోందని.. కాంగ్రెస్, బీజేపీ మధ్యనే తెలంగాణలో పోటీ జరుగుతోందన్నారు. బీజేపీ కోసం బీఆర్ఎస్ పని చేస్తోందన్నారు. ప్రధానమంత్రితో జరిగిన భేటీలో రాష్ట్రానికి రావాల్సిన, కావాల్సిన అంశాలపై నివేదికలు ఇచ్చామన్నారు. ఎస్ఎల్బీసీ పనులు కమిషన్లు రావన్న కారణంగా పదేళ్ల పాటు నిలిపివేశారని రేవంత్ మండిపడ్డారు. ఈ కారణంగానే అ ప్రమాదం జరిగిందన్నారు. కార్మికులను కాపాడేందుకు తీసుకుంటున్న చర్యలను కూడా ప్రధాని మోదీకి వివరించానని రేవంత్ రెడ్డి తెలిపారు.

# 41.50 కి.మీ పాడవుతో ఈ గ్రీన్‌ఫీల్డ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, పెన్ పవర్:** హైదరాబాద్ విస్తరణపై రేవంత్ సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టిన సంగతి తెలిసిందే. ఫ్యూచర్ సిటీ పేరుతో ఫోర్త్ సిటీని ఏర్పాటు చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్ పేట సమీపంలో ఈ సిటీని అభివృద్ధి చేస్తున్నారు. అక్కడే స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తుండగా.. హైదరాబాద్ ఓఆర్ఆర్ నుంచి ఫ్యూచర్ సిటీలను కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ రహదారిని నిర్మించనున్నారు. ఈ రహదారి నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి పనుల కోసం ఊఓఆం టెండర్లను ఆహ్వానించింది. రెండు ప్యాకేజీల్లో ఈ రహదారి పనులు పూర్తి చేసేందుకు సిద్ధమయ్యారు.ప్రస్తుత హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుని రావిర్యాల ఇంటర్‌ఛేంజ్ 13 నుంచి ఆమన్‌గల్ రీజనల్ రింగ్ రోడ్డు కనెక్ట్ చేస్తూ ఈ రహదారి నిర్మించున్నారు. మొత్తం 41.50 కి.మీ పొడవుతో ఈ గ్రీన్‌ఫీల్డ్ రహదారిని ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే రహదారి నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ కొలిక్కి సైతం కొలిక్కి వచ్చింది. దీంతో రహదారి నిర్మాణానికి హెచ్ఎండీఏ టెండర్లు పిలిచింది. తొలిదశలో రావిర్యాల్ ఇంటర్ ఛేంజ్ నుంచి రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట్ వరకు 19.2 కిలోమీటర్ల మేర

రహదారిని నిర్మిస్తారు. రెండోదశలో మీర్‌ఖాన్‌పేట్ నుంచి ఆమన్‌గల్ వరకు మె?త్తం 22.30 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించనున్నారు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కందుకూరు, యాచారం, కడ్తాల్, ఆమన్‌గల్ మండలాలుతో పాటుగా.. 14 గ్రామాలను కలుపుతూ ఈ రహదారిని అందుబాటులోకి తీసుకున్నారు. తొలి దశ- 19.2 కి.మీకు మొత్తం వ్యయం- రూ.1,665 కోట్లు కాగా.. రెండో దశ- 22.30 కి.మీకు రూ.2,365 కోట్లు అంచనా వ్యయంగా నిర్ధారించారు. 100 మీటర్ల వెడల్పుతో యాక్సెస్ కంట్రోల్ ఎక్స్‌ప్రెస్‌వేను నిర్మిస్తున్నారు. ఆరు లైన్ల మెయిన్ క్యారేజ్ వేను భవిష్యత్తులో 8 లైన్లుగా విస్తరించేందుకు వెసులుబాటుగా భూసేకరణ చేపట్టారు.ఆ మార్గంలో మెట్రో, రైల్వే కారిడార్ కోసం అటు ఇటు 20 మీటర్ల వెడల్పుతో భూమి రిజర్వు చేయనున్నారు. పచ్చదనం కోసం 2 మీటర్ల వెడల్పుతో సెంట్రల్ మీడియన్, ఇరువైపులా గ్రీన్‌బెల్ట్, సైకిల్ ట్రాక్, యుటిలిటీ కారిడార్ ఏర్పాటు చేయనున్నారు. టెండర్ పత్రాలు ఫిబ్రవరి 28 నుంచి సమర్పించాలని.. మార్చి 21న సాంకేతిక బిడ్లు తెరవనున్నట్లు హెచ్ఎండీఏ అధికారులు తెలిపారు. కాగా, ఈ రహదారి నిర్మాణంతో ఆయా గ్రామాల్లో భూములు ధరలకు రెక్కలు రానున్నాయి. ఇప్పటికే అక్కడ ఎకరం కోట్లలో పలుకుతుండగా.. మరింతగా పెరగనున్నాయి.

# బీసీ మంత్రం బూమ్ రాంగ్ అవుతోందా....

**వరంగల్ , ఫిబ్రవరి 27, పెన్ పవర్:** తెలంగాణలో కులగణన చేపట్టి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు పెంచి.. పొలిటికల్‌గా మైలేజ్ సాధించాలని కాంగ్రెస్ ఆలోచన చేసింది. దానికి అనుగుణంగా పక్కాగా సర్వే చేపట్టింది. దాదాపు 97శాతం వరకు జనాలు ఈ సర్వేలో పాల్గొన్నారని అసెంబ్లీ సాక్షిగా చెప్పింది. ముస్లింలు, బీసీలు కలిపి రాష్ట్రంలో 56శాతానికి పైగా జనాలు ఉన్నారని సర్కార్ ప్రకటించగా.. దీనిపై విపక్షాలతో పాటు సొంత పార్టీ నేతలు, బీసీ కుల సంఘాల నాయకుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయ్.బీసీ జనాభా తగ్గించి చూపించారని.. సర్వే సరిగా జరగలేదనే ఆరోపణలు రావడంతో ప్రభుత్వం అలర్ట్ అయింది. కులగణన సర్వే విషయంలో జరుగుతున్న ప్రచారాన్ని కంట్రోల్ చేసేందుకు.. సీఎం రేవంత్‌తో పాటు మంత్రులు స్వయంగా రంగంలోకి దిగారు. నష్టనివారణ చర్యలు చేపట్టారు. సర్వే తప్పు అని చెబుతున్న వారిని.. ఎక్కడ తప్పు జరిగిందో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.సర్వే ఎలా జరిగింది.. ఎలాంటి అంశాలు పరిగణనలోకి తీసుకున్నారు.. ఎంత పకడ్బందీగా చేశామన్నది సీఎంతో పాటు మంత్రులు పదేపదే విమర్శిస్తున్నా.. కులగణనపై విమర్శలు ఆగడం లేదు. నెగిటివ్ ప్రచారం కంటిన్యూ అవుతూనే ఉంది. దీంతో బీసీ నేతలను పిలిపించుకొని మరీ మీటింగ్ పెట్టారు సీఎం రేవంత్.కులగణన విషయంలో ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో పనిచేసిందన్నది వివరించారు. విపక్షాలు చేస్తున్న

తప్పుడు ప్రచారాన్ని అడ్డుకట్ట వేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. బీసీ ముఖ్యనేతలంతా.. వారి సామాజికవర్గాలతో సమావేశాలు ఏర్పాటు చేసి.. ప్రభుత్వ పనితీరును వివరించి పాజిటివ్‌గా మలచాలని సూచించారు. ఐతే ఇక్కడే సీన్ రివర్స్ అవుతున్నట్లు కనిపిస్తోంది.సమావేశంలో సీఎం రేవంత్ దిశానిర్దేశం చేసింది ఒకటయితే.. బీసీ నేతలు ప్రవర్తించే తీరు మరోలా ఉంటోంది. యాదవ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్.. మాట్లాడిన మాటలు.. ఇప్పుడు హాట్‌టాపిక్ అవుతున్నాయ్. ప్రభుత్వానికి, పార్టీకి పాజిటివ్‌గా మిగలాల్సిన మీటింగ్.. పూర్తిగా నెగిటివ్ అయిందనే గుసగుసలు వినిపిస్తున్నాయ్.ప్రభుత్వంలో యాదవులకు ప్రాధాన్యత లేదని.. మంత్రివర్గంలో అవకాశం లేకపోవడంతో పాటు.. పదవుల విషయంలో అన్యాయం జరిగిందని అంజన్ కుమార్ కామెంట్ చేశారు. ఇక్కడితో ఆగారా అంటే.. రెడ్డి సామాజికవర్గాన్ని టార్గెట్ చేసి మాట్లాడినట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఆ వర్గాన్ని టార్గెట్ చేస్తూ పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్సీ ఘాటు వ్యాఖ్యలు చేస్తుండగా.. ఇప్పుడు అంజన్ కుమార్ మాటలు.. మంటకు మరింత ఆజ్యం పోసినట్లు అయిందనే చర్చ జరుగుతోంది.తాను రెడ్లను విమర్శించినట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని అంజన్ కుమార్ యాదవ్ ప్రెస్‌నోట్ రిలీజ్ చేసినా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఇక అటు పార్టీ మరో వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కూడా రంగంలోకి దిగారు. ఒకరిద్దరు నేతలు చేసే కామెంట్స్ పరిగణనలోకి తీసుకోవద్దంటూ మేటర్ కూల్ చేసే ప్రయత్నం చేశారు. ఏమైనా కులగణన వ్యవహారం.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చిచ్చును రాజేస్తున్నట్లు కనిపిస్తోంది. కులగణన ద్వారా అనుకున్నది ఒకటైతే.. అవుతోంది ఒకటనే టాక్ నడుస్తోంది.

# ఒక్క స్థానం కోసం 10 మంది పోటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, పెన్ పవర్:** ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ సీటు.. పార్టీలో హీట్ పుట్టిస్తోంది. బలం ఆధారంగా.. పార్టీకి ఒక్క ఎమ్మెల్సీ స్థానం దక్కబోతుండగా.. సిట్టింగ్‌లతో పాటు చాలామంది నేతలు ఆశలు పెంచేసుకుంటున్నారు. ఇంతకీ ఎవరా నేతలు.. పోటీ ఎవరి నుంచి..తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు నగారా మోగింది. తెలంగాణలో మొత్తం 5 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కాబోతుండగా.. ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. పార్టీలు బలాలు లెక్కలోకి తీసుకుంటే.. అధికార కాంగ్రెస్‌కు నాలుగు ఎమ్మెల్సీలు దక్కనుండగా.. బీఆర్ఎస్ ఖాతాలో ఒక స్థానం చేరనుంది.ఐతే ఎమ్మెల్సీ స్థానం కోసం బీఆర్ఎస్‌లో భారీగా పోటీ కనిపిస్తోంది. ఒక్క సీటు కోసం పదిమందికి పైగా నేతలు ఆశలు పెట్టుకున్నారు. ఎవరికి వారు ప్రయత్నాలు కూడా మొదలుపెట్టేశారని టాక్. ఐతే ఈ పోటీ పార్టీలో ఎలాంటి పరిస్థితులకు దారి తీస్తుందనే భయం కనిపిస్తోంది.ప్రస్తుతం బీఆర్ఎస్ నుంచి సత్యవతి రాథోడ్, మహమూద్ ఆలి, శేరి సుభాష్ రెడ్డి, యెగ్గె మల్లేశం పదవీకాలం ముగియనుండగా.. తమకు మరో అవకాశం కల్పించాలని వాళ్లంతా.. కేసీఆర్‌ను కోరుతున్నట్లు తెలుస్తోంది. వీళ్లతో పాటు.. ఆ ఎమ్మెల్సీ స్థానంపై కారు పార్టీలో చాలామంది నేతలు ఆశలు పెట్టుకున్నారు.సామాజిక సమీకరణాలను తెరమీదకు తీసుకొస్తున్నారు. ఎవరికి వారు తమకే అవకాశం కల్పించాలని కోరుతున్నారు. దీంతో ఉన్నదే ఒక్క పదవి.. దాన్ని ఎవరికి ఇవ్వాలన్న దానిపై గులాబీ పార్టీ పెద్దలు డైలమాలో పడిపోయినట్లు ప్రచారం జరుగుతోంది. తెలంగాణ రాజకీయం అంతా బీసీల చుట్టూ తిరుగుతున్న వేళ.. ఆ వర్గం నుంచి భారీగా పోటీ కనిపిస్తోంది.బీసీ కులగణన వ్యవహారం రాజకీయ రచ్చ రేపుతున్న వేళ.. ఒక్క ఎమ్మెల్సీ పదవిని బీసీలకే ఇవ్వాలనే డిమాండ్ వినిపిస్తోంది. బీసీ కోటాలో.. దాసోజు శ్రవణ్, జోగు రామన్న, భిక్షమయ్య గౌడ్ ఎమ్మెల్సీ పదవి ఆశిస్తున్నారు. ఎస్టీ కోటాలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మరోసారి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.ఎస్సీ సామాజికవర్గం నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రసమయి బాలకిషన్.. తమకు ఆ పదవి ఇవ్వాలని కేసీఆర్‌కు విన్నవించినట్లు తెలుస్తోంది. ఇక మైనార్టీ కోటా నుంచి మరోసారి తనకు అవకాశం ఇవ్వాలని మాజీ మంత్రి మహమూద్ అలీతో పాటు..

బీఆర్ఎస్ సీనియర్ నేత సలీం కోరుతున్నారట. వీళ్లు కాకుండా.. మరో ఇద్దరు ముగ్గురు సీనియర్ నేతలు కూడా.. ఎమ్మెల్సీ పదవిపై భారీగానే ఆశలు పెట్టుకున్నారని తెలుస్తోంది.ఉన్నది ఒక్క ఎమ్మెల్సీ స్థానం అయితే.. పోటీపడుతోంది పది మందికి పైగా ఉండడంతో.. బీఆర్ఎస్ అధిష్టానం ఏంచేయాలో తెలియని పరిస్థితుల్లో ఉందట. ఎవరి స్థాయిలో వాళ్లు పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్‌ను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. పదవి కోసం శతవిధాలుగా ట్రై చేస్తున్నారు. దీంతో పదవి ఎవరికి ఇవ్వాలి? మిగతావారిని ఎలా బుజ్జగించాలని కారు పార్టీ హైకమాండ్ సతమతం అవుతోందని టాక్.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట పెన్ పవర్:** ఉమ్మడి కృష్ణ గుంటూరు పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో జి.వి.జే జడ్పీహెచ్ బాయ్స్ హై స్కూల్లో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తన ఓటు హక్కును వినియోగించుకున్నారు

## గొల్లపల్లి లో ఓటు వేసిన దేవినేని ఉమ



**విజయవాడ: పెన్ పవర్:** కృష్ణా - గుంటూరు నియోజకవర్గాలకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ లో తెదేపా నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా ఓటు హక్కును వినియోగించుకున్నారు. దేవినేని ఉమా మాట్లాడుతూ ఓటు మన హక్కు.. ఓటు వేయడం మన బాధ్యత ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఓటు చాలా విలువైనది. గ్రామాల్లో వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి. పట్టభద్రులు, ఉపాధ్యాయులు అంగన్వాడీ, ఆశా వర్కర్లు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న కేశినేని శివనాథ్ దంపతులు

**విజయవాడ : పెన్ పవర్:**

ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని),తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం ఉదయం విజయవాడ తూర్పు నియోజకవర్గం లోని పటమట రైతు బజార్ వద్ద గల కోనేరు బసవపున్నయ్య చౌదరి హై స్కూల్ లో కేశినేని శివనాథ్, సతీమణి కేశినేని జానకి లక్ష్మి తో కలిసి సాధారణ ఓటర్స్ లాగా క్యూ లైన్ లో నిలబడి ఓటు వేశారు. ఎన్నికల నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లును పరిశీలించిఎంపీ కేశినేని శివనాథ్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని ఎంపీ కేశినేని శివనాథ్ ఎన్నికల అధికారులను కోరారు.

## హైవేపై ఆటో-లారీ ఢీ



**తిరుపతి: పెన్ పవర్:** పూతలపట్టు-నాయుడుపేట హైవే రేణిగుంట(ఓ) మరిగుంట సర్కిల్ వద్ద కాసేపటి క్రితం రోడ్డు ప్రమాదం జరిగింది. ఆటో-లారీ ఢీకొన్న ఈ ఘటనలో 8మందికి తీవ్ర గాయాలయ్యాయి. మూలస్థానేశ్వరుడిని దర్శించుకుని వెంకటగిరికి వెళ్తున్న ఆటో, బళ్లారి నుంచి చెన్నై వైపు వస్తున్న లారీ ఎదురెదురుగా ఢీకొన్నట్లు స్థానికులు తెలిపారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

## ఓటు హక్కు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

ఓటు హక్కు విలువ తెలిసిన వాళ్ళం కాబట్టి ఢిల్లీలో ఎన్ని ముఖ్యమైన పనులు ఉన్నా కేంద్ర మంత్రులతో సమావేశాలు ఉన్నా అన్నిటినీ పక్కనపెట్టి నేను నా ఓటు వేయడానికి వచ్చాను." అని గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు మాట్లాడారు. ఉమ్మడి గుంటూరు కృష్ణాజిల్లాలలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కేంద్ర మంత్రి పెమసాని గారు తన ఓటు హక్కును గురువారం వినియోగించుకున్నారు. తెనాలిలోని రావి సాంబయ్య మున్సిపల్ బాయ్స్ హై స్కూల్ లో ఆయన తన ఓటు వేశారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మేధావులు, విజ్ఞానవంతులు, సమాజ శ్రేయస్సు కోరే ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఓటు వెయ్యటానికి ఒక్క గంట సమయం వేచించాలని కోరారు. పట్టభద్రులు వేసే ఈ ఓటు విలువ 6ఏళ్ల అభివృద్ధికి ఉత్తమిస్తుందని గుర్తు చేశారు.

# నేను అరెస్ట్ కాలేదు: పైలెట్ రోహిత్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:** తనను దుబాయిలో అరెస్ట్ చేశారని ప్రచారం జరుగుతోందని, అందులో ఏ మాత్రం వాస్తవం లేదని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఓ వీడియో విడుదల చేశారు. 'నేను, నా ఇంట్లో హైదారాబాద్ మణికొండలో ఉన్నాను. తప్పుడు ప్రచారం నమ్మకండి. ప్రజలందరికీ శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు. నా తాండూర్ ప్రజలకు శివరాత్రి పండుగ శుభాకాంక్షలు' అని రోహిత్ రెడ్డి ఓ వీడియో విడుదల చేశారు....

# రైల్వే కోడూరులో పోసానికి వైద్య పరీక్షలు

**అన్నమయ్య పెన్ పవర్:**
అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లెకు సినీ నటుడు, రచయిత పోసాని కృష్ణమురళి తరలించారు. బుధవారం న్న రాత్రి గచ్చిబౌలిలో పోసాని అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. పోలీసులు గురువారం ఉదయం ఓబులవారిపల్లె పోలీస్స్టేషన్కు తీసుకెళ్లారు. ఉదయం రైల్వేకోడూరు ప్రభుత్వాస్పత్రిలో పోసానికి వైద్య పరీక్షలు జరిపించారు. వైద్య పరీక్షల అనంతరం కోర్టుకు పోసాని తరలించారు. పోసానిపై ఏపీ వ్యాప్తంగా పలు కేసులు నమోదు అయినట్లు సమాచారం. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదు నమోదయింది

# ప్రభల వివాదంలో పోలీసుల లాఠీ ఛార్జ్

**విజయవాడ పెన్ పవర్:** యనమలకుదురులో రెండు ప్రభల మధ్య వివాదం చేలరేగింది. పరస్పరం వాగ్వాదం తో పోలీసులు రంగంలోకి దిగారు ఒక వర్గం పై మాత్రమే లాఠీలు ఝుళిపించారని మరో వర్గం ఆరోపించింది. పోలీసుల లాఠీ చార్జ్ లో పలువురికి గాయాలు అయ్యాయి. వివాదాన్ని పరిష్కరించకుండా .. పోలీసులే తమను కొట్టారని బాధితుల ఆవేదన వ్యక్తం చేసారు.

# ఆరు నెలల్లోనే ఫోరెన్సిక్ ల్యా?బ్ పనులు 90 శాతం పూర్తి

**గుంటూరు, ఫిబ్రవరి 27, పెన్ పవర్:** రాజధాని అమరావతి నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. అమరావతికి కేంద్రం నుంచి సహకారం కూడా అందుతూ ఉండటంతో నిర్మాణ పనుల్లో వేగం పెరిగింది. అమరావతిలో వివిధ మౌలిక వసతుల నిర్మాణం కోసం ఇప్పటికే టెండర్లు కూడా ఆహ్వానించారు. త్వరలోనే వీటిని ఖరారు చేసి.. మార్చి 15 నుంచి పనులు ప్రారంభించనున్నారు. మరోవైపు అమరావతిలో మరో ప్రతిష్టా?త్మక నిర్మాణం వేగంగా రూపుదిద్దుకుంటోంది. అమరావతిలో ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఫోరెన్సిక్ ల్యాబ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని హోం మంత్రి వంగలపూడి అనిత ఎక్స్వేదికగా వెల్లడించారు. హోంమంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం.. ఏపీ ఫోరెన్సిక్ ల్యాబ్ డైరెక్టర్ జి.పాలరాజు.. వంగలపూడి అనితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమరావతిలోని తుళ్లూరులో ఐదు ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ కార్యాలయం నిర్మాణ పనుల పురోగతిని హోం మంత్రికి వివరించారు. ఆరు నెలల్లోనే ఫోరెన్సిక్ ల్యా?బ్ పనులు 90 శాతం పూర్తయ్యాయని.. ప్రయోగశాల పనులూ చురుగ్గా జరుగుతున్నాయని వివరించారు. ఈ విషయాన్ని హోం మంత్రి అనిత ఎక్స్ వేదికగా వెల్లడించారు. నేరస్థులను పట్టుకోవడంతో పాటుగా నేర నిరూపణలో శాస్త్రీయ ఆధారాల విశ్లేషణకు ఫోరెన్సిక్ ల్యాబ్ అనేది చాలా అవసరం. ఈ నేపథ్యంలోనే అమరావతిలో అంతర్జాతీయ స్థాయి ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ నిర్మాణం ప్రారంభించారు. 2017 డిసెంబర్లో తుళ్లూరులో అప్పటి టీడీపీ ప్రభుత్వం హయాంలో దీనికి శంకుస్థాపన చేశారు. రూ.400 కోట్ల అంచనాతో ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. అయితే 2019 ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించడంతో అమరావతి ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ నిర్మాణం ఆగిపోయింది. 2024 ఎన్నికల్లో విజయం అనంతరం టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ పనులను మళ్లీ ప్రారంభించారు. మొత్తం మూడు బ్లాకలలో ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ నిర్మాణం జరుగుతోంది. ప్రస్తుతం బ్లాక్ 1 నిర్మాణం పూర్తి కావొచ్చింది. రెండో బ్లాక్కు సంబంధించిన పిల్లర్ల పనులు జరుగుతున్నాయి. ఈ ఫోరెన్సిక్ ల్యాబొరేటరీలో డీఎన్ఏ, నార్కోటిక్స్, బయోమెట్రిక్స్, సైబర్, బాలిస్టిక్స్, ఫోరెన్సిక్ అకౌంటింగ్కు సంబంధించిన ఎక్సలెన్స్ కేంద్రాలు, ట్రైనింగ్, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ విభాగాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

# ఎస్ఎల్బీసీ ఘటన లో ప్రభుత్వం ఘోరంగా విఫలం

**హైదరాబాద్ పెన్ పవర్:**
మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలోని ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు చెందిన బిఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులు గురువారం నాడు ఎస్ఎల్బీసీ ఘటన స్థలానికి వెళ్లారు. అంతకు ముందు కోకాపేట్ లోని తన నివాసం వద్ద హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఎస్ ఎల్ బి సి ఘటనలో సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైంది. దాదాపు ఐదు రోజులు పూర్తవుతున్నప్పటికీ సహాయక చర్యలు కనీసం ప్రారంభం కాలేదు. వివిధ ఏజెన్సీల మధ్య సమన్వయన్ని సాధించడంలో కూడా ప్రభుత్వం ఫెయిల్ అయింది. కేంద్ర ప్రభుత్వ బృందాలు, రాష్ట్ర ప్రభుత్వ బృందాలు, ఏజెన్సీ మధ్య సమన్వయం లోపించింది. వీరికి డైరెక్షన్ ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయింది. మంత్రులు అక్కడికి వెళ్లి హెలికాప్టర్లలో టీవీ ఇంటర్వ్యూలు ఇవ్వడానికి పోటీ పడుతున్నారు తప్ప, సహాయక చర్యలు చేపట్టడంలో పూర్తిగా ఫెయిల్ అయ్యారు. పైనుంచి హెలికాప్టర్ లో చూస్తే సొరంగం లోపల ఏమన్నా కనిపిస్తాదా, ప్రత్యేకంగా చూడడానికి వీఎక్స్ రే కెమెరాలు ఉన్నాయా? హెలికాప్టర్లలో చెక్కర్లు కొట్టుడు టీవీ ఇంటర్వ్యూలు ఏమిటో నాకు అర్థం కావడం లేదు. వారి ప్రాణాలు కాపాడటానికి ప్రతి నిమిషం కూడా చాలా ముఖ్యమైనటువంటిది. క్షణం కూడా చాలా విలువైనటువంటిది. ఎంత తొందరగా సహాయక చర్యలు ప్రారంభించడం ద్వారా వాళ్ల ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయాలని అన్నారు.
లోపల ఆహారం లేక తాగునీరు లేక చావు బ్రతుకుల మధ్య కొట్టాడుతున్నారు. వారి ప్రాణాల మీద రాష్ట్ర ప్రభుత్వానికి శ్రద్ధ కరువైంది ఏమో అనిపిస్తుంది. సహాయక చర్యలు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడం దారుణం. ప్రమాదం జరగటం దురదృష్టకరం, ఇలాంటి పరిస్థితుల మధ్య ఘటన జరిగింది ఆ విషయాలన్నీ బయటికి రావాలి. జరిగిన సంఘటన తర్వాత ప్రభుత్వ స్పందన బాధాకరంగా ఉంది. రేవంత్ రెడ్డి హెలికాప్టర్ వేసుకొని ఎన్నికల ప్రచారానికి వెళ్లిండు. ఎనిమిది మంది ప్రాణాలు ముఖ్యమా? ఎన్నికల ప్రచారం ముఖ్యమా రేవంత్ రెడ్డికి? కనీసం అక్కడికి వెళ్లి, ఒక డైరెక్షన్ ఇవ్వడంలో రేవంత్ రెడ్డి, నీటి పారుదల మంత్రి పూర్తిగా ఫెయిలయ్యారని మండిపడ్డారు.

# సేనాని ఈజ్ బ్యాక్

**అమరావతి పెన్ పవర్:** పవన్తో పెట్టుకుంటే ఏమవుతుందో.. పవన్ రంగంలోకి దిగితే ఎలా ఉంటుందో చెప్పడానికి.. అసెంబ్లీ సాక్ష్యంగా మారింది. ఒక్కో మాట.. ఒక్కో తూటాలా వినిపించింది. స్వరం మారేదే లేదు.. స్టాండ్లో మార్పు లేదు అన్నట్లుగా ఫ్యాన్ పార్టీని చెడుగుడు ఆడుకున్నారు పవన్. పొత్తుల నుంచి అసెంబ్లీలో వైసీపీ ఎత్తుల వరకు.. కొన్నింటికి క్లారిటీ, ఇంకొన్నింటికి తన మార్క్ వార్నింగ్ ఇచ్చారు. సేనాని ఈజ్ బ్యాక్ అనిపించారు. వైసీపీ, పవన్ యుద్ధం.. ఎప్పటికీ చల్లారనిది! అదే అనిపించింది అసెంబ్లీ సమావేశాల్లో డిప్యూటీ సీఎం మాటలు వింటే. నిజానికి ఎన్నికల ముందు ఫ్యాన్ పార్టీని పవన్.. అంశాలవారీగా చీల్చి చెండాడారు. డిప్యూటీ సీఎం అయ్యాక.. పాలనపై మీదే ఫోకస్ పెట్టి తన పని తాను చేసుకోపోతున్నారు. ఐతే వైసీపీ నుంచి మాత్రం విమర్శలు ఆగలేదు. కూటమిలో లుకలుకలు స్టార్ట్ అయ్యాయని.. పవన్ దూరం జరుగుతున్నారంటూ సోషల్మీడియా వేదికగా వైసీపీ ప్రచారం మొదలుపెట్టింది.



ఐతే వాటిపై ఇన్నాళ్లు మౌనంగా ఉన్న పవన్.. అసెంబ్లీ సాక్షిగా విరుచుకుపడ్డారు. పాత పవన్ను గుర్తు చేశారు. అదే ఫైర్.. అదే దూకుడు.. తగ్గేదే లే, తగ్గింది లే అన్నట్లుగా పవన్ మాటలు వినిపించాయ్. అసెంబ్లీ సమావేశాల మొదటిరోజు 20 నిమిషాలు మాత్రమే సభకు హాజరైన వైసీపీ ఎమ్మెల్యేలు.. గందరగోళం క్రియేట్ చేశారు. స్పీకర్ పోడియం ఎదుట నిరసన తెలపడంతో పాటు.. గవర్నర్ ప్రసంగాన్ని అడ్డగించే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత సభ నుంచి వాకౌట్ చేశారు. సభలో జగన్ తీరుపై.. పవన్ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. ప్రతిపక్ష హోదా రాదని ఫిక్స్ అవ్వాలంటూ చురకలు అంటించారు. దీనిపై వైసీపీ రియాక్ట్ అవగా.. శాసనసభ వేదికగా పవన్ ఫైర్ అయ్యారు. వైసీపీ సభ్యుల తీరు చూస్తే టెర్రరిజం గుర్తుకు వచ్చిందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పేరెత్తి చెప్పకపోయినా.. వైసీపీ ప్రతీ మాటకు కౌంటర్ ఇచ్చారు. పవన్ మాటలు.. ఫ్యాన్ పార్టీకి తగలాల్సినచోట తగినట్లు అనిపించాయ్. వైసీపీ చేసిన రచ్చకు తాను క్షమాపణ చెప్తున్నానంటూ.. ఫ్యాన్ పార్టీని దిమ్మతిరిగే షాక్ ఇచ్చారు పవన్. ఇది రాజకీయంగా జనసేనకు కలిసివచ్చే అవకాశాలు లేకపోలేదు. కూటమి విషయంలో స్ట్రాంగ్ స్టేట్మెంట్ ఇచ్చారు.
పదేళ్లు కూటమిగానే ఉంటాం.. అధికారం తమదే అన్న పవన్ ఇప్పుడు మరో ఐదేళ్లు పెంచారు. కూటమి ప్రభుత్వం 15ఏళ్లు కొనసాగుతుందని చెప్పారు. ఎవరెవరో ఏదేదో మాట్లాడుతున్నారని.. ఏదీ పట్టించుకోమని అన్నారు. కూటమిలో లుకలుకలు అంటూ వైసీపీ చేస్తున్న ప్రచారానికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఎన్ని కష్టాలు వచ్చినా.. కలిసే ఉంటామని కూటమిని నిలబెడతామని హామీ ఇచ్చారు. వైసీపీ విషయంలో ఎప్పటికీ తగ్గేదే లే అన్నట్లు పవన్ మాటలు వినిపించాయ్. ఎన్నికల ప్రచారంలో వైసీపీని నిలదీసిన పవన్.. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కూడా అదే కంటిన్యూ చేస్తున్నారు. ప్రజావేదికల కూల్చివేతల నుంచి.. అమరావతి రైతులపై దాడు, చంద్రబాబు జైలు, కల్తీ లడ్డూ వరకు ప్రతీ విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఫ్యాన్ పార్టీని ఓ ఆట ఆడుకున్నారు పవన్ కల్యాణ్. వైసీపీ విషయంలో ఏ విషయం మర్చిపోయేది లేదని.. అన్నింటినీ నిలదీస్తాం, కడిగేస్తాం అన్నట్లుగా కనిపిస్తున్నారు. రాజకీయ వైరం మాత్రమే కాదు.. అంతకుమించి అన్నట్లుగా వైసీపీ మీద పవన్ యుద్ధం చేస్తున్నారా అనిపిస్తోంది కొన్నిసార్లు ! చంద్రబాబు అయినా వైసీపీ విషయంలో అంతో ఇంతో మౌనం వహిస్తున్నారేమో కానీ.. పవన్ మాత్రం అలా కనిపించడం లేదు.

# పవన్ వ్యాఖ్యలతో పార్టీ కేడర్ లో అసహనం



**కాకినాడ, ఫిబ్రవరి 27, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా మారిపోయారంటున్నారు. ప్రశ్నించడం మానేసి ఫక్తు రాజకీయ నేత అవతారమెత్తారన్నది ఆ పార్టీనేతలతో పాటు సొంత సామాజికవర్గం నుంచి వినిపిస్తున్న మాటలు. గతంలో పదేళ్ల పాటు ప్రశ్నిస్తూ, ప్రభుత్వాన్ని ఎదరిస్తూ పాలిటిక్స్ లోనూ పవర్ స్టార్ గా చెలామణి అయిన పవన్ కల్యాణ్ గొంతు గత తొమ్మిది నెలల నుంచి పెగలకపోవడంపై సొంత పార్టీ క్యాడర్ అసహనం వ్యక్తంచేస్తుంది. ఎవరైనా పవన్ కల్యాణ్ ను ముఖ్యమంత్రిగా చూడాలనుకున్నారు. లక్షలాది మంది ఆయన అభిమానులతో పాటు, కాపు సామాజికవర్గం కూడా పవన్ వల్లనే తొలిసారి తమకు ముఖ్యమంత్రి పదవి దక్కుతుందని ఆశించారు. కానీ పవన్ వ్యాఖ్యలు చూస్తుంటే అది నిజమయ్యేటట్లు కనిపించడం లేదంటున్నారు. మొన్న పదేళు ్ల చంద్రబాబు ముఖ్యమంత్రి గా కొనసాగాలని ఆకాంక్షించిన పవన్ కల్యాణ్ తాజాగా మరో ఐదేళ్లు పెంచి పదిహేనేళ్ల వరకూ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుందని చెప్పారు. ఎన్ని లొసుగులు ఉన్నప్పటికీ తాము కలసే ఉంటామని చెప్పారు. జగన్ పై విమర్శలు చేసిన పవన్ కల్యాణ్ చంద్రబాబు పరిపాలన దక్షతను మరోసారి ప్రశంసించారు. గ్రూప్ 2 అభ్యర్థులకు జరిగిన అన్యాయం విషయంలో కానీ, మిర్చి రైతులకు సరైన గిట్టుబాటు ధరలు లేక ఆందోళన చెందుతున్నప్పటికీ ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా వదిలేయడాన్ని వేరేరకంగా అభిమానులు చూస్తున్నారు. పదేళ్లు తాము చూసిన పవన్ కల్యాణ్ వేరు. నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత చూస్తున్న ఆయన వేరు అన్నట్లుగా ఉందని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ప్రభుత్వం ఎన్ని తప్పులు చేస్తున్నా ప్రశ్నించకుండా ప్రశంసించడమేంటని జనసేన నేతలే అంటున్నారు. జగన్ ను ప్రజలు ఛీ కొట్టారు. ఆయనను అధికారానికి దూరంగా ఉంచారు. అలాంటి జగన్ ను విమర్శించి ఏమాత్రం ప్రయోజనం లేదు. అదే సమయంలో ప్రజాసమస్యలపై నిలదీసే తత్వాన్ని పవన్ కల్యాణ్ పూర్తిగా కోల్పోయారంటూ జనసేన పార్టీ నేతలే అభిప్రాయపడుతున్నారు. సనాతన ధర్మమంటూ తిరిగితే సరిపోతుందా? ప్రజా సమస్యలను పట్టించుకోవాల్సిన పనిలేదా? అని ఎదురు ప్రశ్నలు పవన్ కు ఎదురవుతున్నాయి. కూటమి ధర్మం కాబట్టి పవన్ కల్యాణ్ టీడీపీని ప్రశ్నించలేకపోవచ్చు. కానీ అదే సమయంలో ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఆయన ప్రయత్నించడం ఎంత మాత్రం తప్పు కాదు. మిర్చి రైతుల ఆందోళన జరుగుతున్నప్పుడు మిర్చి యార్డుకు వెళ్లవచ్చు. అలాగే కొన్నినిర్ణయాలు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్నా, దానిని వెనకేసుకు రావడం ఏమాత్రం బాగాలేదని సొంత పార్టీ క్యాడర్ అంటుంది. ఇప్పటి వరకూ పవన్ కల్యాణ్ అధికారంలో లేరు కాబట్టి ఆయన ఏం మాట్లాడినా చెల్లింది. అధికారంలో లేనప్పుడు సుగాలి ప్రీతి హత్య వ్యవహారాన్ని పదే పదే ప్రస్తావించిన పవన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు అడగటం లేదని కూడా అంటున్నారు. అందుకే పవన్ కల్యాణ్ క్రమంగా పొలిటికల్ పరంగా ఇమేజ్ కోల్పోతున్నట్లే కనపడుతుంది. ఆయనలో ప్రశ్నించే తత్వం కనుమరుగై ప్రశంసించడమే పనిగా పెట్టుకోవడాన్ని కొందరు తప్పుపడుతున్నారు.

# ప్రకాశం, పల్నాడులలో బయో గ్యాస్ ప్లాంట్లు

**ఒంగోలు, ఫిబ్రవరి 27, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ బయో గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. తొలి దశలో భాగంగా పల్నాడు, ప్రకాశం జిల్లాలలో రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఏపీలో కంప్రెస్ట్ బయో గ్యాస్ (సీబీజీ) ప్లాంట్ల ఏర్పాటు గురించి రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ప్రతినిధులు మంగళవారం మంత్రి గొట్టిపాటి రవి కుమార్తో చర్చించారు. సచివాలయంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్తో ఆర్ఐఎల్ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కంప్రెస్ట్ బయో గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటును వేగవంతం చేయాలని రిలయన్స్ ప్రతినిధులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ కోరారు. తొలి విడతలో భాగంగా ప్రకాశం, పల్నాడు జిల్లాల్లోని బంజరు భూముల్లో రిలయన్స్ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వివరించారు. ఈ ప్లాంట్ల ఏర్పాటు కోసం కావాల్సిన భూమిని అందించాలని రెవెన్యూశాఖ మంత్రిని కోరినట్లు గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో 500 కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు రిలయన్స్ సంస్థ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. 65 వేల కోట్లు పెట్టుబడి పెట్టి 500 బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా రెండున్నర లక్షల మందికి ఉపాధి అవకాశాలు దక్కుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. తొలి దశలో భాగంగా ప్రకాశం జిల్లా కనిగిరి, పల్నాడు జిల్లాలలో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. రిలయన్స్ బయో ఎనర్జీ లిమిటెడ్ ద్వారా ఈ ఇంటిగ్రేటెడ్ కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. కనిగిరిలో మొదటి ప్లాంటు ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. కనిగిరిలో రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాట కోసం 4000 ఎకరాల బంజరు భూమిని గుర్తించినట్లు తెలిసింది. ఈ నాలుగు వేల ఎకరాలను రిలయన్స్ ఇండస్ట్రీస్కు లీజుకు ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. బీడు భూములు అధికంగా ఉన్న నేపథ్యంలో కనిగిరి ప్రాంతాన్ని ఎంపిక చేసినట్లు సమాచారం. ఈ బంజరు భూముల్లో ఒక రకమైన గడ్డిని పెంచి.. ఆ గడ్డి ద్వారా బయో గ్యాస్ ఉత్పత్తి చేయనున్నారు. బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు కోసం సేకరించనున్న నాలుగు వేల ఎకరాల భూమిలో.. ప్రభుత్వ భూమికి అయితే ఎకరాకు ఏడాదికి 15 వేలు, ప్రైవేట్ భూమికి అయితే ఎకరాకు ఏడాదికి రూ.30వేలు చొప్పున కౌలు చెల్లించనున్నట్లు సమాచారం. వీలైనంత త్వరగా రైతులతో మాట్లాడి కౌలు ఒప్పందాలు పూర్తి చేయాలని అధికారులు ఆలోచిస్తున్నారు.


# అంతు పట్టని జగన్ స్ట్రాటజీ



**విజయవాడ, ఫిబ్రవరి 27, పెన్ పవర్:** అనర్హత భయమే వైసీపీని అసెంబ్లీకి తీసుకొచ్చిందా.. అందుకే ఒక్కరోజు సమావేశాలకు మాత్రమే పరిమితం అయ్యారా.. అదే నిజం అయితే మళ్లీ ప్రతిపక్ష హోదా నినాదం ఎందుకు.. అసెంబ్లీలో జగన్ ఎపిసోడ్‌పై జరుగుతున్న చర్చ ఏంటి?కూటమి అధికారంలోకి వచ్చాక.. ఎప్పుడూ లేనంత ఆసక్తి రేపాయ్ ఈసారి అసెంబ్లీ సమావేశాలు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తానని.. లేదంటే ప్రెస్ మీట్ పెట్టి ప్రశ్నిస్తూ ఉంటానని చెప్పిన జగన్.. బడ్జెట్ సమావేశాలకు హాజరు కావడమే దీనికి కారణం. సభకు వచ్చిన జగన్.. ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. గవర్నర్ ప్రసంగం జరుగుతున్న సమయంలో ఆందోళనకు దిగారు.పోడియం ఎదుట.. ప్రతిపక్ష పార్టీ హోదా ఇవ్వాలని నినాదాలు చేశారు. కొద్దిసేపు నిరసనలు చేసిన తర్వాత.. ప్రభుత్వం తీరు, గవర్నర్ స్పీచ్?కు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశారు. సభకు వచ్చినట్లే వచ్చిన జగన్.. 20 నిమిషాల్లోనే పార్టీ సభ్యులతో కలిసి వాకౌట్ చేయటం కొత్త చర్చకు కారణం అయింది. జగన్ అలా వచ్చి ఇలా వెళ్లడం ఇప్పుడు రాజకీయ రచ్చకు కారణం అవుతోంది. భయంతోనే జగన్ అసెంబ్లీకి వచ్చారంటూ అధికార పార్టీ నేతలు ఓ రేంజ్‌లో టార్గెట్ చేస్తున్నారు.నిజానికి అసెంబ్లీకి వైసీపీ హాజరుపై.. కొంతకాలంగా భారీ మాటల యుద్ధం జరుగుతోంది. స్పీకర్ చైర్‌లో డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు ఉండగా.. జగన్‌ను సభలో కూర్చొబెట్టాలని అధికార ఆశపడుతుంది అనడంలో ఎలాంటి అనుమానం లేదు. ఐతే తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేగాని సభకు రానంటూ జగన్ డిమాండ్ చేస్తున్నారు.దీంతో అధికార పార్టీ సరికొత్త అస్త్రాన్ని తెరమీదకు తీసుకవచ్చింది. 60 రోజులు సభకు రాకపోతే.. చట్టప్రకారం ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తామని స్పీకర్ అయ్యన్నతో పాటు.. డిప్యూటీ స్పీకర్ రఘురామ వార్నింగ్ ఇచ్చారు. 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు అనర్హత ప్రమాదం నుంచి బయటపడాలంటే.. సభకు వచ్చి తీరాల్సిందేనని తేల్చి చెప్పారు.దీంతో రాజకీయం రసవత్తరంగా కనిపించింది. ఇలాంటి పరిణామాల మధ్య జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్యేలతో కలిసి అసెంబ్లీకి హాజరై.. ప్రతిపక్ష హోదా నినాదం వినిపించి వెళ్లిపోయారు. జగన్ తీరుపై ఇప్పుడు అధికార పార్టీ మాటల యుద్ధం మొదలుపెట్టింది. 60రోజుల పాటు అసెంబ్లీకి రాకపోతే సభ్యత్వం కోల్పోతామనే భయంతోనే.. జగన్‌తో పాటు వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చి సంతకాలు చేసి వెళ్లిపోయారంటూ టార్గెట్ చేస్తున్నారు.ప్రజాసమస్యల గురించి మాట్లాడకుండా ప్రతిపక్ష హోదా అడగడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఐదేళ్లలో ప్రతిపక్ష హోదా రాదని వైసీపీ నేతలు ఫిక్స్ అయితే బెటర్ అంటూ పవన్ కల్యాణ్ సెటైర్లు వేశారు. ఓవరాల్‌గా జగన్ రాక.. ఇప్పుడు ఏపీ రాజకీయాలను మరింత ఇంట్రెస్టింగ్‌గా మార్చింది. ఇక అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసిన తర్వాత.. పార్టీ నేతలతో తాడేపల్లిలో భేటీ అయిన జగన్.. ప్రతిపక్ష హోదా ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి లేదని.. అసెంబ్లీకి వెళ్లడం కంటే.. జనాల్లోకి వెళ్లి పోరాడడం బెటర్ అని నేతలకు సూచించారు.అసెంబ్లీలో సంతకాలు చేసి.. అనర్హత పడకుండా వైసీపీ నేతలు జాగ్రత్త పడ్డారని.. ఇదంతా భయమే అని అధికార పార్టీ నేతలు వైసీపీ టార్గెట్‌గా విమర్శలు గుప్పిస్తున్నారు. ఆ భయంతోనే ఒక్కరోజు సమావేశాలకు మాత్రమే పరిమితం అయ్యారని.. ఇకపై హాజరుకానని చెప్పేది అందుకే అంటున్నారు.ఏమైనా ఏపీ అసెంబ్లీ రూల్స్ చుట్టూ తిరిగిందీ రెండు రోజులు. 60రోజులు వరుసగా హాజరుకాకపోతే రూల్స్ ప్రకారం సభ్యత్వం రద్దవుతుందని వైసీపీని అధికార పార్టీ సభకు రప్పిస్తే.. ఒక్కరోజు అలా వచ్చి సంతకాలు చేసి.. ఇక రామని చెప్పి అదే రూల్స్‌ను ఆయుధంగా వాడుకుంది వైసీపీ అనే గుసగుసలు వినిపిస్తున్నాయ్. సభకు వచ్చినట్లే వచ్చి.. వాకౌట్ చేసి జగన్ తన స్ట్రాటజీ ఏంటూ ప్రూవ్ చేసుకున్నారన్నది మరికొందరి అభిప్రాయం. అసెంబ్లీ సమావేశాలు మరీ ఇంత ఆసక్తిగా ఉంటాయని అనుకోలేదంటూ చర్చ మొదలుపెట్టారు.. ఈ వ్యవహారం అంతా చూసినవాళ్లు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# ఓ వైపు రాజీనామాలు.. మరో వైపు ఒత్తిళ్లు



**కడప, ఫిబ్రవరి 27, పెన్ పవర్:** నేతల వరుస రాజీనామాలు ఓవైపు టెన్షన్ పెడుతుంటే.. ఉన్న నాయకుల్లో ఆధిపత్య పోరు వైసీపీని మరింత కార్నర్ అయ్యేలా చేస్తోంది. మిగతా చోట్ల ఎలా ఉన్నా? జగన్ సొంత జిల్లాలోనే ఫ్యాన్ రెక్కలు చప్పుడు చేస్తున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయ్. లీడర్లను కాపాడుకోవడానికి జగన్..చాలా కష్టపడుతున్నారనే ప్రచారం జరుగుతోంది.జమ్మలమడుగులో కీలక నేతలు ఒకరిపై ఒకరు సాకులు చెప్పుకుంటూ పార్టీని డైలమాలో పడేస్తున్నారట. జమ్మలమడుగు రగడకు చెక్ పెట్టకపోతే ఉన్న పార్టీ కేడర్ జారుకునే పరిస్థితి కనిపిస్తోంది. మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మధ్య.. జమ్మలమడుగు జగడం నడుస్తోంది. జగన్ ఎన్నిసార్లు సర్దిచెప్పినా.. పరిస్థితి మళ్లీ మొదటికే వస్తోందనే గుసగుసలు వినిపిస్తున్నాయ్.ఆ మధ్య సుధీర్ రెడ్డి, రామసుబ్బారెడ్డి మధ్య సయోధ్య కుదిర్చిన జగన్.. జమ్మలమడుగులో చెరో మూడు మండలాలు చూసుకోమని చెప్పి పంపించారు. ఎవరికి కేటాయించిన మండలాల్లో.. అప్పటి నుంచి వాళ్లు కార్యక్రమాలు చేసుకుంటూ వస్తున్నారు. ఐతే కొద్దిరోజుల పాటు అంతా బాగానే ఉంది. ఇన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.. ఇప్పుడు జమ్మలమడుగు పార్టీ కార్యాలయానికి తరచుగా వస్తున్నారు.ఇదే మరోసారి చర్చకు దారి తీస్తుంది. మరోవైపు ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పార్టీ కార్యక్రమాలతో పాటు? రైతు నిరసనలను అజెండాగా పెట్టుకుని తనకు కేటాయించిన మండలాల్లో పార్టీ బలోపేతం దిశగా ముందుకు వెళ్తున్నారు. ఇప్పుడు సుధీర్ రెడ్డి రాకతో వైసీపీ కేడర్ కన్ఫ్యూజన్‌లోకి వెళ్తున్నట్టు టాక్.రామసుబ్బారెడ్డికి కేటాయించిన మండలాల్లో.. ఇప్పుడు సుధీర్ రెడ్డి పర్యటించడం కొత్త చర్చకు దారి తీస్తోంది. లోకల్‌గా ఫ్యాన్ పార్టీకి ట్రబుల్ క్రియేట్ చేస్తోంది. సుధీర్‌రెడ్డి మీద వ్యతిరేకంతో ఉన్న కొందరు నేతలు.. ఎవరి దారి వారు చూసుకునేందుకు కూడా రెడీ అవుతున్నారట. వైసీపీ నుంచి జంప్ అయ్యే ప్రయత్నాలు కూడా మొదలుపెట్టారని ప్రచారం జరుగుతోంది.

రామ సుబ్బారెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనడానికి వెళ్లారు. ఇలాంటి టైమ్‌లో జమ్మలమడుగులో సుధీర్ రెడ్డి పర్యటించగా.. ఈ విషయాలను పార్టీ కేడర్ జగన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. తమకు ఒక్క లీడర్‌ను కేటాయించాలని కోరినట్లు టాక్. దానికి కొంత టైమ్ పడుతుందని.. త్వరలోనే అన్నీ సెట్ అవుతాయని చెప్పి వాళ్లను జగన్ తిరిగి పంపించినట్లు తెలుస్తోంది.ఏమైనా జమ్మలమడుగు ఆధిపత్య జగడం.. ఇప్పుడు వైసీపీని ప్రమాదంలో పడేసేలా ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించకపోతే.. పార్టీ కేడర్ చేయి జారిపోయే ప్రమాదం ఉందనే హెచ్చరికలు వినిపిస్తున్నాయ్.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# ఐదు జిల్లాల అభివృద్ధి పరుగులు

**ఏలూరు, గుంటూరు, ఫిబ్రవరి 27, పెన్ పవర్:** అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి మరో కీలక అప్‌డేట్ వచ్చింది. అమరావతి చుట్టుపక్కల 5 జిల్లాల్లో ఓఆర్‌ఆర్‌ను నిర్మించనున్నారు. దీని మొత్తం పొడవు 189.9 కిలోమీటర్లు ఉండనుంది. కోల్‌కతా– చెన్నై జాతీయ రహదారి నుంచి ఓఆర్‌ఆర్‌కి దక్షిణం, తూర్పు దిశల మధ్యలో రెండు అనుసంధాన రహదారులను నిర్మించనున్నారు. దీనికి సంబంధించిన 8 ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి..అమరావతి ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి 189.9 కిలోమీటర్లకు ఇటీవల ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ఆమోదం తెలిపింది. విజయవాడ తూర్పు బైపాస్ అవసరం లేదని తేల్చేసింది. దానికి ప్రత్యామ్నాయంగా రెండు లింక్ రోడ్ల నిర్మాణానికి అవకాశం కల్పించింది.హైదరాబాద్‌లో గచ్చిబౌలి వైపు నుంచి ఓఆర్‌ఆర్‌కి అనుసంధానం ఉన్నట్లే.. చెన్నై–కోల్‌కతా జాతీయ రహదారిలో విజయవాడ బైపాస్ మొదలయ్యే కాజా నుంచి తెనాలి సమీపంలోని నందివెలుగు వరకు 17 కి.మీ మేర ఆరు వరుసల అనుసంధాన రహదారిని నిర్మించనున్నారు.దీని కోసం మూడు ఎలైన్‌మెంట్లను ఎన్‌హెచ్‌ఏఐ సిద్ధం చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. గుంటూరు బైపాస్‌లో బుడంపాడు నుంచి నారాకోడూరు వద్ద ఓఆర్‌ఆర్ వరకు నాలుగు వరుసలుగా రహదారిని విస్తరిస్తరించనున్నారు. దీనికి సంబంధించి మూడు ఎలైన్‌మెంట్లను సిద్ధం చేశారు.ఔటర్ రింగ్ రోడ్డు 5 జిల్లాల పరిధిలో 3 మండలాల్లోని 121 గ్రామాల మీదుగా వెళ్లనుంది. కృష్ణా జిల్లాలో.. బాపులపాడు మండలంలోని బండారుగూడెం, అంపాపురం, గన్నవరం మండలంలోని సగ్గురు ఆమని, బల్లిపర్రు, బుతుమిల్లిపాడు, ఉంగుటూరు మండలంలోని పెద్దఅవుటపల్లి, ఆత్కూరు, పొట్టిపాడు, తేలప్రోలు, వెలినూతల, వెల్దిపాడు, తరిగొప్పుల, వేంపాడు, బొకినాల, మానికొండ, కంకిపాడు మండలంలోని మారేడుమాక, కోలవెన్ను, ప్రొద్దుటూరు, కొణతనపాడు, దావులూరు, చలివేంద్రపాలెం, నెప్పల్లె, కుందేరు, తోట్లవల్లూరు మండలంలోని రొయ్యూరు, చినపులిపాక, బొడ్డపాడు, నార్త్ వల్లూరు, సౌత్ వల్లూరు గుండా ఓఆర్‌ఆర్ వెళ్లనుంది..ఎన్టీఆర్ జిల్లాలో.. కంచికచర్ల మండలంలోని కంచికచర్ల, పెరెకలపాడు, గొట్టుముక్కల, మున్నలూరు, మొగులూరు, కునికినపాడు, వీరులపాడు మండలంలోని పొన్నవరం, జగన్నాథపురం, జుజ్జూరు, చెన్నారావుపాలెం, తిమ్మాపురం, గూడెం మాధవరం, అల్లూరు, నరసింహారావుపాలెం, జి.కొండూరు మండలంలోని జి.కొండూరు, కుంటముక్కల, దుగ్గిరాలపాడు, పెట్రంపాడు, గంగినేనిపాలెం, నందిగామ, కోడూరు, మైలవరం మండలంలోని మైలవరం, పొందుగుల, గణపవరం మీదుగా రింగ్ రోడ్డును నిర్మించనున్నారు.ఏలూరు జిల్లాలో.. ఆగిరిపల్లి మండలంలోని బొద్దనపల్లె, గరికపాటివారి కండ్రిక, పిన్నమరెడ్డిపల్లి, నుగొండపల్లి, ఆగిరిపల్లి, చొప్పరమెట్ల, నరసింగపాలెం, సగ్గూరు, కృష్ణవరం, సురవరం, కల్లటూరు మీదుగా ఓఆర్‌ఆర్ నిర్మాణం జరగనుంది..గుంటూరు జిల్లాలో.. మంగళగిరి మండలంలోని కాజా, చినకాకాని, తాడికొండ మండలంలోని పాములపాడు, రావెల, మేడికొండూరు మండలంలోని సిరిపురం, వరగాని, మందపాడు, మంగళగిరిపాడు, డోకిపర్రు, విశదల, పేరేచర్ల, వెలవర్తిపాడు, మేడికొండూరు, పెదకాకాని మండలంలోని నంబూరు, దేవరాయబొట్లపాలెం, అనుమర్లపూడి, దుగ్గిరాల మండలంలోని చిలువూరు, కంఠంరాజు కొండూరు, ఈమని, చింతలపూడి, పెనుమూలి, కొల్లిపర మండలంలోని వల్లభాపురం, మున్నంగి, దంతలూరు, కుంచవరం, అత్తోట, తెనాలి మండలంలోని కొలకలూరు, నందివెలుగు, గుడివాడ, అంగలకుదురు, కఠేవరం, సంగం జాగర్లమూడి, చేబ్రోలు మండలంలోని గొడవర్రు, నారాకోడూరు, వేజెండ్ల, సుద్దపల్లి, శేకూరు, వట్టిచెరుకూరు మండలంలోని కొర్నెపాడు, అనంతవరప్పాడు, చమళ్లమూడి, కుర్నూతల, గుంటూరు తూర్పు మండలంలోని ఏటుకూరు, గుంటూరు, బుడంపాడు, గుంటూరు పశ్చిమ మండలంలోని పొత్తూరు, అంకిరెడ్డిపాలెం మీదుగా ఓఆర్‌ఆర్ వెళ్లనుంది..ఇక పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని లింగాపురం, ధరణికోట, దిడుగు, నెమలికల్లు, పెదకూరపాడు మండలంలోని ముస్సాపురం, పాటిబండ్ల, జలాల్‌పురం, కంభంపాడు, తాళ్లూరు, లింగంగుంట్ల, కాశిపాడు గ్రామాల మీదుగా అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును నిర్మించనున్నారు. దీంతో ఆయా గ్రామాల్లో భూముల ధరలు భారీగా పెరుగుతాయని రియల్టర్లు చెబుతున్నారు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# తగ్గేదెలా... వైసీపీపై పవన్ యాక్షన



**విజయవాడ, ఫిబ్రవరి 27, పెన్ పవర్:** పవన్‌తో పెట్టుకుంటే ఏమవుతుందో.. పవన్ రంగంలోకి దిగితే ఎలా ఉంటుందో చెప్పడానికి.. అసెంబ్లీ సాక్ష్యంగా మారింది. ఒక్కో మాట.. ఒక్కో తూటాలా వినిపించింది. స్వరం మారేదే లేదు.. స్టాండ్‌లో మార్పు లేదు అన్నట్లుగా ఫ్యాన్ పార్టీని చెడుగుడు ఆడుకున్నారు పవన్. పొత్తుల నుంచి అసెంబ్లీలో వైసీపీ ఎత్తుల వరకు.. కొన్నింటికి క్లారిటీ, ఇంకొన్నింటికి తన మార్క్ వార్నింగ్ ఇచ్చారు. సేనాని ఈజ్ బ్యాక్ అనిపించారు.వైసీపీ, పవన్ యుద్ధం.. ఎప్పటికీ చల్లారనిది! అదే అనిపించింది అసెంబ్లీ సమావేశాల్లో డిప్యూటీ సీఎం మాటలు వింటే. నిజానికి ఎన్నికల ముందు ఫ్యాన్ పార్టీని పవన్.. అంశాలవారీగా చీల్చి చెండాడారు. డిప్యూటీ సీఎం అయ్యాక.. పాలనపై మీదే ఫోకస్ పెట్టి తన పని తాను చేసుకోపోతున్నారు. ఐతే వైసీపీ నుంచి మాత్రం విమర్శలు ఆగలేదు.కూటమిలో లుకలుకలు స్టార్ట్ అయ్యాయని.. పవన్ దూరం జరుగుతున్నారంటూ సోషల్‌మీడియా వేదికగా వైసీపీ ప్రచారం మొదలుపెట్టింది. ఐతే వాటిపై ఇన్నాళ్లు మౌనంగా ఉన్న పవన్.. అసెంబ్లీ సాక్షిగా విరుచుకుపడ్డారు. పాత పవన్‌ను గుర్తు చేశారు. అదే ఫైర్.. అదే దూకుడు.. తగ్గేదే లే, తగ్గింది లే అన్నట్లుగా పవన్ మాటలు వినిపించాయ్.అసెంబ్లీ సమావేశాల మొదటిరోజు 20 నిమిషాలు మాత్రమే సభకు హాజరైన వైసీపీ ఎమ్మెల్యేలు.. గందరగోళం క్రియేట్ చేశారు. స్పీకర్ పోడియం ఎదుట నిరసన తెలపడంతో పాటు.. గవర్నర్ ప్రసంగాన్ని అడ్డగించే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత సభ నుంచి వాకౌట్ చేశారు. సభలో జగన్ తీరుపై.. పవన్ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు.ప్రతిపక్ష హోదా రాదని ఫిక్స్ అవ్వాలంటూ చురకలు అంటించారు. దీనిపై వైసీపీ రియాక్ట్ అవగా.. శాసనసభ వేదికగా పవన్ ఫైర్ అయ్యారు. వైసీపీ సభ్యుల తీరు చూస్తే టెర్రరిజం గుర్తుకు వచ్చిందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పేరెత్తి చెప్పకపోయినా.. వైసీపీ ప్రతీ మాటకు కౌంటర్ ఇచ్చారు. పవన్ మాటలు.. ఫ్యాన్ పార్టీకి తగలాల్సినచోట తగినట్లు అనిపించాయ్.వైసీపీ చేసిన రచ్చకు తాను క్షమాపణ చెప్తున్నానంటూ.. ఫ్యాన్ పార్టీని దిమ్మతిరిగే షాక్ ఇచ్చారు పవన్. ఇది రాజకీయంగా జనసేనకు కలిసివచ్చే అవకాశాలు లేకపోలేదు. కూటమి విషయంలో స్ట్రాంగ్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. పదేళ్లు కూటమిగానే ఉంటాం.. అధికారం తమదే అన్న పవన్ ఇప్పుడు మరో ఐదేళ్లు పెంచారు.కూటమి ప్రభుత్వం 15ఏళ్లు కొనసాగుతుందని చెప్పారు. ఎవరెవరో ఏదేదో మాట్లాడుతున్నారని.. ఏదీ పట్టించుకోమని అన్నారు. కూటమిలో లుకలుకలు అంటూ వైసీపీ చేస్తున్న ప్రచారానికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఎన్ని కష్టాలు వచ్చినా.. కలిసే ఉంటామని కూటమిని నిలబెడతామని హామీ ఇచ్చారు.వైసీపీ విషయంలో ఎప్పటికీ తగ్గేదే లే అన్నట్లు పవన్ మాటలు వినిపించాయ్. ఎన్నికల ప్రచారంలో వైసీపీని నిలదీసిన పవన్.. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కూడా అదే కంటిన్యూ చేస్తున్నారు. ప్రజావేదికల కూల్చివేతల నుంచి.. అమరావతి రైతులపై దాడు, చంద్రబాబు జైలు, కల్తీ లడ్డూ వరకు ప్రతీ విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఫ్యాన్ పార్టీని ఓ ఆట ఆడుకున్నారు పవన్ కల్యాణ్.వైసీపీ విషయంలో ఏ విషయం మర్చిపోయేది లేదని.. అన్నింటినీ నిలదీస్తాం, కడిగేస్తాం అన్నట్లుగా కనిపిస్తున్నారు. రాజకీయ వైరం మాత్రమే కాదు.. అంతకుమించి అన్నట్లుగా వైసీపీ మీద పవన్ యుద్ధం చేస్తున్నారా అనిపిస్తోంది కొన్నిసార్లు ! చంద్రబాబు అయినా వైసీపీ విషయంలో అంతో ఇంతో మౌనం వహిస్తున్నారేమో కానీ.. పవన్ మాత్రం అలా కనిపించడం లేదు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# జనసేన గూటికి మాజీ మంత్రి

**ఒంగోలు, ఫిబ్రవరి 27, పెన్ పవర్:** ఆ మాజీమంత్రి టీడీపీలో చేరేందుకు చేస్తున్న ప్రయత్నాలు బూమరాంగ్ అవుతున్నాయంట. పార్టీ మారాలని వైసీపీకి రాజీనామ చేసి నెలల గడుస్తున్నా టైమ్ కలసి రావటం లేదట. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఒకప్పుడు సన్నిహితుడిగా పేరున్న ఆ మాజీ మంత్రికి ఇప్పుడు చంద్రబాబు అపాయింట్‌మెంటే దొరకడం లేదంట. వైసీపీలోకి వెళ్లి తప్పు చేశాను.. తిరిగి సొంత గూటికి వచ్చేస్తానని అంటున్నా.. ఆయనకి చిన్న బాబు నో ఎంట్రీ బోర్డు పెట్టారంట. ప్రకాశం జిల్లాకు చెందిన మాజీమంత్రి శిద్దా రాఘవరావు.. బడా గ్రానేట్ వ్యాపారి.. కొద్ది నెలల క్రితం వైసీపీకి రాజీనామా చేశారు. 2014లో చంద్రబాబు కేబినెట్లో మంత్రిగా పనిచేసిన శిద్దా రాఘవరావు.. 2019లో ఒంగోలు టీడీపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో టీడీపీ ఓటమి తర్వాత ఆయన వ్యాపార అవసరాల కోసం వైసీపీ కండువా కప్పుకున్నారు. 2024 ఎన్నికల్లో దర్శి నియోజక వర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేయాలని ఆయన భావించినా సాధ్యపడలేదు. వైసీపీ అధ్యక్షుడు జగన్ ఉమ్మడి ప్రకాశం లోని అద్దంకి, ఒంగోలు, మార్కాపురం స్థానాలలో ఏదో ఒక స్థానం నుంచి పోటీ చేయాలని సూచించినా ఆయన సుముఖత వ్యక్తం చేయలేదు.తెలుగుదేశం పార్టీ నుంచి రాజకీయ ఆరంగ్రేటం చేసిన శిద్దా రాఘవరావు 2004లో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తొలిసారి పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం టీడీపీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు.. 2014లో ప్రకాశం జిల్లా దర్శి నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఎమ్మెల్యేగా తొలిసారి విజయం సాధించి అప్పటి అధికార టీడీపీలో కీలక శాఖలకు మంత్రిగా పనిచేశారు. 2019 ఎన్నికలలో కూడా ఆయన తిరిగి దర్శి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాలని భావించినా అప్పటి రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ తరఫున ఒంగోలు పార్టమెంట్ అభ్యర్థిగా బరిలో దిగాల్సి వచ్చింది. అయితే, ఆ ఎన్నికల్లో ఆయన అప్పటి వైసీపీ అభ్యర్ది మాగుంట శ్రీనివాసులరెడ్డి చేతిలో పరాజయం పాలయ్యారు.2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావటంతో కొంతకాలం తర్వాత అప్పటి ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో వైసీపీ కండువా కప్పుకున్నారు. వైసీపీ ఓటమి తర్వాత ఆ పార్టీకి రాజీనామా

చేసిన శిద్దా తాను ఏ పార్టీలో చేరాలనుకుంటున్నాననే విషయం మాత్రం ఇప్పటి వరకు ఎక్కడా ప్రకటించలేదు. అయితే విజయవాడ వరదల సమయంలో సీఎం చంద్రబాబును కలవడం రాజకీయవర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. తన సోదరులతో వెళ్లి చంద్రబాబును కలిసిన శిద్దా.. వరద బాధితులకు విరాళం ఇచ్చారు. అయితే వైసీపీకి రాజీనామా చేసిన అనంతరం ఆయన చంద్రబాబును కలవాలని చూస్తున్నా అది సాధ్యపడటంలేదట.పార్టీ నుంచి తనకు ఎటువంటి పదవుల హామీలు లభించక పోయినా తాను మాత్రం టీడీపీలోకి తిరిగి వచ్చేందుకు సిద్దంగా ఉన్నానని శిద్దా రాఘవరావు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనర్ధన్ తో రాయబారం నడిపినా అధిష్టానం వైపు నుంచి గ్రీన్ సిగ్నల్ రావడం లేదంట. అధినేత నుంచి క్లారిటీ రాక పోవటంతో టీడీపీలో చేరిక కోసం ఎదురు చూస్తున్నారన్న ప్రచారం సాగుతోంది. శిద్దా టీడీపీలో చేరిక విషయంలో సీఎం చంద్రబాబు కొంత వరకు సానుకూలంగా ఉన్నప్పటికీ.. మంత్రి నారా లోకేష్ మాత్రం ఆయన రాకకు సుముఖత వ్యక్తం చేయటం లేదని తెలుస్తోంది.సీఎం చంద్రబాబుతో పాటు నారా లోకేష్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇస్తేనే శిద్దా టీడీపీ చేరికకు లైన్ క్లియర్ అవుతుందని పార్టీ లోని సీనియర్ నేతలు కూడా శిద్దా తేల్చి చెప్పారట. దీంతో ఆయన చేసేదేమీ లేక అవకాశం కోసం చూస్తూ ఉండి పోయారట. ఇప్పటకే ఒంగోలుకు చెందిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి జనసేన పార్టీలో చేరారు. అప్పట్లో శిద్దా రాఘవరావుకి బాలినేని దగ్గర ఉండి వైసీపీ కండువ కప్పించారు. టీడీపీ నుంచి శిద్దాకి లైన్ క్లియర్ కాకపోతే మార్చి నెలలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాటికి శిద్దాకు జనసేన కండువా కప్పించడానికి బాలినేని రూట్ క్లియర్ చేస్తున్నారంట. శిద్దా జనసేనలో జాయిన్ అయితే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పార్టీకి బలమైన ఆర్థిక అండ దొరకడంతో పాటు ఇటు పార్టి ఎదుగుదలకు ఉపయోగపడుతుందనేది బాలినేని ఆలోచనగా తెలుస్తుంది. చూడాలి మరి శిద్దా రాఘవరావు ఏ పార్టీ పంచకు చేరతారో?

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# మ్యాక్స్ వెల్‌తో కాదు.. ఆస్ట్రేలియాతో ఆడుతున్నాం: ఆఫ్ఘనిస్తాన్ కెప్టెన్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీలో శుక్రవారం (ఫిబ్రవరి 28) కీలక సమరం జరగబోతుంది. గ్రూప్ బి లో ఆస్ట్రేలియాతో ఆఫ్ఘనిస్తాన్ తలపడుతుంది. సెమీస్ కు అర్హత సాధించాలంటే ఈ మ్యాచ్ లో ఇరు జట్లకు గెలుపు తప్పనిసరి. లాహోర్ వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ కోసం క్రికెట్ అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఈ మ్యాచ్ లో గెలిచిన జట్టు సెమీ ఫైనల్ కు అర్హత సాధిస్తుంది. ఆస్ట్రేలియా ఓడిపోతే చివరి మ్యాచ్ లో సౌతాఫ్రికా ఇంగ్లాండ్ చేతిలో భారీ తేడాతో గెలవాలని కోరుకోవాలి. దాదాపు 120 పరుగుల తేడాతో సౌతాఫ్రికా తమ చివరి మ్యాచ్ లో ఓడిపోవాలి.

సూపర్ ఫామ్ లో ఉన్న సౌతాఫ్రికా అంత భారీ తేడాతో ఓడిపోవడం దాదాపు అసాధ్యం. మరోవైపు ఆఫ్ఘనిస్తాన్ ఓడిపోతే టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. దీంతో ఇరు జట్లు గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నాయి. భారత కాలమాన ప్రకారం మ్యాచ్ మధ్యాహ్నం 2:30 గంటలకు జరుగుతుంది. ఈ మ్యాచ్ కు ముందు ఆఫ్ఘనిస్తాన్ కెప్టెన్ షాహిదీ విలేఖరులతో మాట్లాడాడు. ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ లో మీరు మ్యాక్స్ వెల్ కోసం ఏదైనా ప్రణాళికతో వస్తున్నారా అనే ప్రశ్న అడిగారు. దీనికి ఆఫ్ఘన్ కెప్టెన్ సానుకూలంగా స్పందించాడు.

"ఆస్ట్రేలియా జట్టు కోసం ప్రణాళికలు ఉన్నాయి. మ్యాక్స్ వెల్ 2023 వరల్డ్ కప్ లో నిజంగా బాగా ఆడాడు. కానీ అది చరిత్రలో భాగం. ఆ తర్వాత మేము వారిని టీ20 ప్రపంచ కప్ లో ఓడించాము. మేము ప్రత్యర్థి జట్టు గురించి ఆలోచిస్తాము. కేవలం వ్యక్తిగత ఆటగాడి కోసం మేము ప్లాన్ చేయడానికి రావట్లేదు. మేము మ్యాక్స్ వెల్ తో మాత్రమే ఆటట్లేదు. ఆస్ట్రేలియా జట్టుతో ఆడుతున్నాం. సెమీ-ఫైనల్ గురించి ఎక్కువగా ఆలోచించి ఒత్తిడిలోకి వెళ్లాలనుకోవట్లేదు". అని షాహిద్ మ్యాచ్ కు ముందు చెప్పుకొచ్చాడు.

**ఆస్ట్రేలియా జట్టు:**
మాథ్యూ షార్ట్, ట్రావిస్ హెడ్, స్టీవెన్ స్మిత్ (కెప్టెన్), మార్నస్ లాబుస్చాగ్నే, జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), అలెక్స్ కారీ, గ్లెన్ మాక్స్వెల్, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా, స్పెన్సర్ జాన్సన్, జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్, ఆరోన్ హార్డీ, సీన్ అబాట్, తన్వీర్ సంఘ

**ఆఫ్ఘనిస్థాన్ జట్టు:**
రహ్మానుల్లా గుర్బాజ్(వికెట్ కీపర్), ఇబ్రహీం జద్రాన్, సెదిఖుల్లా అటల్, రహమత్ షా, హష్మతుల్లా షాహిదీ (కెప్టెన్), అజ్మతుల్లా ఒమర్జాయ్, మహ్మద్ నబీ, గుల్బాదిన్ నైబ్, రషీద్ ఖాన్, నూర్ అహ్మద్, ఫజల్హక్ అల్ అహ్మద్, ఫజల్హక్ అల్ ఫరూఖ్, ఇష్మద్ నంగేయాలియా ఖరోటే, నవీద్ జద్రాన్

# ఐపీఎల్ 2025.. కీలక బాధ్యతల కోసం కెవిన్ పీటర్సన్‌ను దించిన ఢిల్లీ క్యాపిటల్స్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 సీజన్ లో ఢిల్లీ క్యాపిటల్స్ మెంటార్ గా ఇంగ్లాండ్ దిగ్గజ క్రికెటర్ కెవిన్ పీటర్సన్ ఎంపికయ్యాడు. గురువారం (ఫిబ్రవరి 27) ఢిల్లీ యాజమాన్యం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. ఢిల్లీ జట్టులోకి రావడం పట్ల పీటర్సన్ సంతోషం వ్యక్తం చేశాడు. "ఢిల్లీ జట్టులో చేరడం చాలా సంతోషంగా ఉంది. ఢిల్లీ జట్టుతో నాకు చాలా మధురమైన జ్ఞాపకాలు ఉన్నాయి. ఈ నగరం అంటే నాకు ఎంతో ఇష్టం. 2025లో ఢిల్లీ జట్టు టైటిల్ గెలవడంతో నేను చేయగలిగినదంతా చేస్తాను" అని పీటర్సన్ తన ఎక్స్ ద్వారా తెలిపాడు.

ఢిల్లీ క్యాపిటల్స్ ప్రధాన కోచ్‌గా హేమాంగ్ బదానీ, అసిస్టెంట్ కోచ్ మాథ్యూ మోట్, బౌలింగ్ కోచ్ మునాఫ్ పటేల్, క్రికెట్ డైరెక్టర్ వేణుగోపాల్ రావులతో కలిసి పని చేయనున్నాడు. 44 ఏళ్ల పీటర్సన్ 2009 నుండి 2016 వరకు ఐపీఎల్ లో ఆడాడు. ఐపీఎల్ ప్రారంభం సీజన్ లలో పీటర్సన్ ఢిల్లీ జట్టు తరపున ఆడిన ఈ ఇంగ్లాండ్ క్రికెటర్ ఆ తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్, పూణే ఫ్రాంచైజీలకు ప్రాతినిధ్యం వహించాడు. మొత్తం 36 ఐపీఎల్ మ్యాచ్‌ల్లో 1001 పరుగులు చేశాడు. ఓవరాల్ టీ20 క్రికెట్ విషయానికి వస్తే 200 టీ20 మ్యాచ్‌ల్లో 5,695 పరుగులు చేశాడు. ఇప్పటివరకు ఐపీఎల్ లో ఢిల్లీ క్యాపిటల్స్ టైటిల్ గెలవలేదు. 2020లో ఫైనల్‌కు చేరుకోవడం వారి అత్యుత్తమ ప్రదర్శన. 2024 ఐపీఎల్ సీజన్ చూసుకుంటే వారు ఆరో స్థానంతో సరిపెట్టుకున్నారు. 2025 ఐపీఎల్ మెగా ఆక్షన్ కు ముందు కెప్టెన్ రిషబ్ పంత్‌ను వదులుకున్నారు. అక్షర్ పటేల్ , కుల్దీప్ యాదవ్ , ట్రిస్టన్ స్టబ్స్, అభిషేక్ పోరెల్‌లను రిటైన్ చేసుకున్నారు. రానున్న సీజన్ లో కేఎల్ రాహుల్, హ్యారీ బ్రూక్, ఫాఫ్ డు ప్లెసిస్, మిచెల్ స్టార్క్ లాంటి ఆటగాళ్లతో పటిష్టంగా కనిపిస్తుంది.

# కోటి రూపాయలు, SUV కారు తీసుకురా..: కట్నం కోసం భార్యకు దీపక్ హుడా వేధింపులు



**హైదరాబాద్ పెన్ పవర్:** అర్జున అవార్డు గ్రహీత, మాజీ ప్రపంచ ఛాంపియన్ బాక్సర్ సవీతి బూరా తన భర్తపై సంచలన ఆరోపణలు చేసింది. తన భర్త, కబడ్డీ ఆటగాడు దీపక్ హుడా .. అతని కుటుంబసభ్యులు అదనపు కట్నం కోసం తనను వేధించారని పోలీసులకు పిర్యాదు చేసింది. దాంతో, వారిపై హర్యానాలోని హిసార్‌లో ఎఫ్ఐఆర్ నమోదయ్యింది.

పెళ్ళై మూడేళ్లు.. రోజూ గొడవలు..!ఈ జంట మొదటిసారి ఒక మారథాన్‌లో కలుసుకున్నారు. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారడంతో.. మూడేళ్ల క్రితం జూలై 7, 2022న వివాహం చేసుకున్నారు. ఆ సమయంలో సవీతి బూరా కుటుంబం.. కోటి రూపాయల నగదు, ఫార్చ్యూనర్ కారు వరుడి కుటుంబానికి బహుమతిగా ఇచ్చారు. అయినప్పటికీ, తన వైవాహిక జీవితంలో ఏనాడూ సంతోషం లేదని బూరా ఆరోపిస్తోంది. పెళ్లైన నెల రోజులకే అదనపు కట్నం కోసం భర్త వేధింపులు మొదలయ్యాయని పేర్కొంది. హుడా తనను బంధించి హింసించి, శారీరకంగా దాడి చేశాడని తెలిపింది. కోటి రూపాయల నగదు, ఎస్‌యూవీ(%ాఖుం%) కారు కట్నంగా డిమాండ్ చేశాడని ఆరోపించింది. ఈ మేరకు భర్త దీపక్ హుడా, వదిన పూనమ్‌పై ఫిర్యాదు చేయడంతో వారిపై BNSలోని సెక్షన్ 85 కింద హర్యానాలోని హిసార్‌లో ఎఫ్ఐఆర్ నమోదయ్యింది. దీనిపై హుడాను విచారణకు పిలవగా.. అతడు హాజరు కాలేదని పోలీసులు తెలిపారు. భారత బాక్సర్.. కోర్టులో విడాకుల కేసును కూడా దాఖలు చేశారు.

**ఎవరీ బూరా, హుడాలు..?**

సవీతి బూరా భారత మాజీ బాక్సర్. ఈమె లైట్ హెవీ వెయిట్ విభాగంలో 2023 IBA మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకాన్ని సాధించింది. అలాగే, 2014 AIBA మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకాన్ని గెలుచుకుంది.

ఇక హుడా విషయానికొస్తే, భారత కబడ్డీ ప్లేయర్. గతంలో భారత కబడ్డీ జట్టుకు నాయకత్వం వహించాడు. 2016లో దక్షిణాసియా క్రీడల్లో స్వర్ణం, 2014 ఆసియా క్రీడల్లో కాంస్యం గెలిచిన భారత కబడ్డీ జట్టులో ఇతను సభ్యుడు. ప్రో కబడ్డీ లీగ్‌లో కూడా పాల్గొన్నాడు. అంతేకాదు, ఈ ప్లేయర్ రాజకీయ అరంగ్రేటమూ చేశాడు. 2024 హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో రోహ్‌తక్ జిల్లాలోని మెహం నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయాడు.



భూమి పెడ్నేకర్ యొక్క ఫ్యాషన్ యొక్క అధునాతనత AWE

# రుక్మిణిని ఆపడం కష్టమే ఇక..!



కన్నడ భామలకు తెలుగులో సూపర్ ఫాలోయింగ్ ఉంటుంది. ప్రస్తుతం నేషనల్ మొత్తం షేక్ చేస్తున్న రష్మిక మందన్న కూడా కన్నడ పరిశ్రమ నుంచి వచ్చి టాలీవుడ్ లో పాపులర్ అయ్యాకే పాన్ ఇండియా లెవెల్ లో క్రేజ్ తెచ్చుకుంది. రష్మిక దారిలోనే మరికొంతమంది హీరోయిన్స్ టాలీవుడ్ బాట పడుతున్నారు. అందులో తన క్యూట్ లుక్స్ తో ఆల్రెడీ తెలుగు ఆడియన్స్ మనసులు కాజేసిన రుక్మిణి వసంత్ కూడా ఉంది. కన్నడలో సప్త సాగర దాచె ఎల్లో సినిమా చేసిన రుక్మిణి ఆ సినిమా తెలుగు వెర్షన్ సప్త సాగరాలు దాటితో మెస్మరైజ్ చేసింది.

ఆ సినిమా కమర్షియల్ గా వర్క్ అవుట్ కాకపోయినా రుక్మిణికి మాత్రం మంచి పాపులారిటీ వచ్చింది. ఐతే అమ్మడి టాలీవుడ్ ఎంట్రీ గ్రాండ్ గా ప్లాన్ చేస్తుండగా సైలెంట్ గా నిఖిల్ తో అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమా చేసింది. ఐతే అది ఎలా వచ్చిందో అలా వెళ్లింది. ఇక లేటెస్ట్ గా అమ్మడు ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబో సినిమాలో ఛాన్స్ అందుకుందని టాక్. ఎన్టీఆర్ నీల్ సినిమాకు రుక్మిణి దాదాపు కన్ ఫర్మ్ అన్నట్టే లెక్క. ఐతే అమ్మడు ఆ సినిమా చేస్తే మాత్రం తప్పకుండా నెక్స్ట్ టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనేలా ఉంటుందని చెప్పొచ్చు. రుక్మిణి కూడా టాలీవుడ్ టాప్ చెయిర్ మీదే కన్నేసినట్టు తెలుస్తుంది. తారక్ తో ఛాన్స్ అది కూడా ప్రశాంత్ నీల్ సినిమా కాబట్టి సినిమా ఎలా లేదన్నా అదరగొట్టేస్తుందని చెప్పొచ్చు. ఐతే ఈ సినిమా ఓకే అవ్వడమే ఆలస్యం రుక్మిణి కోసం తెలుగు దర్శక నిర్మాతలు క్యూ కడుతున్నట్టు తెలుస్తుంది. ఎన్టీఆర్ సినిమా పూర్తయ్యే దాకా వేరే సినిమా చేసే ఛాన్స్ లేదు. అందుకే రుక్మిణి మరో సినిమా సైన్ చేయలేదని తెలుస్తుంది. ఐతే తారక్ సినిమా పూర్తై రిలీజ్ అయితే మాత్రం రుక్మిణిని ఆపడం ఎవరి వల్లా కాదనిపించేలా క్రేజ్ తెచ్చుకుంటుందని చెప్పొచ్చు. ఆల్రెడీ యూత్ అంతా అమ్మడి మాయలో పడిపోగా ఎన్టీఆర్ సినిమాతో టాప్ రేంజ్ కి వెళ్లబోతుంది. సో టాలీవుడ్ కి మరో స్టార్ హీరోయిన్ వచ్చినట్టే అని సౌండ్ చేయాల్సిందే అని చెప్పొచ్చు.



ఖుషీ కపూర్ ప్రతి సందర్భానికి గ్రేస్ తెస్తుంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com